# ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్



2 లో..

కౌంటింగ్ సరళి వివరాలను వెల్లడించిన జిల్లా రిటర్నింగ్ అధికారి

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 05, జూన్ 2024 16 పేజీలు





## ఖమ్మంలో కాంగ్రెస్

# అఖండ విజయం

### 4,67,847 ఓట్ల మెజారిటీతో ఖమ్మం ఎంపీగా రఘురామిరెడ్డి సంచలనం

2వ పేజీలో...

ఆల్ టైం రికార్డు విజయం సాధించిన హస్తం పార్టీ

ముందే చెప్పిన "వార్త" జాతీయ దినపత్రిక

అవకాశాలను చేజార్చుకున్న బీఆర్ఎస్ అభ్యర్థి నామ

అక్షర సత్యమైన "నామ సెల్ఫ్ గోల్ "కథనం

కౌంటింగ్ మధ్యలోనే వెళ్లిపోయిన నామ








వార్తలో ప్రచురితమైన కథనం..

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి సంచలన విజయం నమోదు చేసి రికార్డు విజయం సాధిస్తారని ఆయన గెలుపు నల్లేరు మీద నడకేనని, సిట్టింగ్ ఎంపీగా ఉన్న బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు సెల్ఫ్ గోల్‌తో కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధిస్తుందని ఎన్నికలపై "వార్త జాతీయ దినపత్రిక " రాసిన "నామ సెల్ఫ్ గోల్ " కథనం అక్షర సత్యమైంది. ఉమ్మడి ఖమ్మం జిల్లా పార్లమెంటు ఎన్నికల సరళిపై ఎప్పటికప్పుడు పరిశీలనాత్మక కథనాలు రాసిన వార్త దినపత్రిక ఎంపీ ఎన్నికల్లో గెలుపోటములపై పలు సంచలన కథనాలు రాసిన విషయం తెలిసిందే. కాగా మంగళవారం జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ఖమ్మం పార్లమెంటు చరిత్రలో కనీవినీ ఎరుగని సంచలన విజయాన్ని నమోదు చేశారు. గతంలో ఉన్న ఆల్ టైం రికార్డు 1,68,062 చెరిపేసి ఎవరికి అందనంతగా ఏకంగా 4,67,847 ఓట్ల మెజారిటీ రికార్డు విజయాన్ని నమోదు చేశారు. మొత్తం 21 రౌండ్లలో పూర్తయిన ఓట్ల లెక్కింపులో ఆద్యంతం కాంగ్రెస్ అభ్యర్థి తన విజయయాత్రను ఎక్కడా వెనకడుగు లేకుండా ప్రతి రౌండ్‌లోనూ తిరుగులేని మెజారిటీ సాధిస్తూ స్పష్టమైన సంకేతానిచ్చాడు.




## ఏజెన్సీలో కాంగ్రెస్ హవా

### పోరికకు భారీమెజార్టీ

భద్రాచలం, ప్రభాతవార్త :

మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి మంగళవారం నిర్వహించిన ఎన్నికల కౌంటింగ్‌లో భద్రాద్రికొత్తగూడెం జిల్లా పరిధిలోని భద్రాచలం, పినపాక, ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ హవా కొనసాగింది. పోరిక బలరాంనాయక్ సమీప టీఆర్ఎస్ అభ్యర్థిని మాలోత్ కవితపై విజయం 3,49,028 ఓట్ల మెజార్టీతో గెలుపొందడం జరిగింది. ఈ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో డోర్నకల్, మహబూబాబాద్, నర్సంపేట, ములుగు, పినపాక, ఇల్లందు, భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి కవితకు 1,46,666 ఓట్ల మెజార్టీ రాగా ఈ ఎన్నికల్లో బలరాంనాయక్‌కు భారీ మెజార్టీ రావడం గమనార్హం. పినపాక అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో 2024 ఎంపీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి అజ్మీరా సీతారాంనాయక్‌కు 15,170 ఓట్లు బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవితకు 28,111, కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు 77,430 ఓట్లు వచ్చాయి. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గంలో సీతారాంనాయక్‌కు 12,494 ఓట్లు కవితకు 33,658 ఓట్లు బలరాంనాయక్‌కు 92957 ఓట్లు లభించాయి. భద్రాచలం

2 లో..

## నేడు ఎమ్మెల్సీ ఎన్నికల..

# కౌంటింగ్

96 టేబుల్స్‌పై లెక్కింపు

ఉదయం 8 గంటలకు లెక్కింపు ప్రారంభం

సాయంత్రం 4 గంటల నుంచి మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు

అధికారులు, సిబ్బంది నియామకం

కౌంటింగ్ పూర్తికి మూడు రోజులు పట్టే అవకాశం

### ఏర్పాట్లు సిద్ధం చేసిన అధికారులు

ఖమ్మం, ప్రభాతవార్త

నల్గొండ ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక కౌంటింగ్ నేడు నల్లగొండలో ప్రారంభించేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు.



2 లో..

# ఖమ్మంలో కాంగ్రెస్ అఖండ విజయం

**(మొదటి పేజీ తరువాయి..)**

మొత్తం మీద ఖమ్మం పార్లమెంటుకు జరిగిన ఎన్నికల్లో 12,40,582 ఓట్లు పోల్‌కాగా అందులో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి 7,59,603 ఓట్లు పోల్‌కాగా రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావకు 2,97,592 ఓట్లు పోలయ్యాయి. ఇక మూడో స్థానంలో బీజేపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు 1,17,075 ఓట్లు పోలయ్యాయి. ఫైనల్‌గా కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు రికార్డు స్థాయిలో 4,67,847 ఓట్ల మెజారిటీతో సంచలన విజయం సాధించారు. ఫలితంగా సిట్టింగ్ ఎంపీ ఉన్న నామ నాగేశ్వరరావుకు నిరాశ ఎదురైంది. రాజకీయాల్లో మొదటిసారిగా ఎంపీ అభ్యర్థిగా బీజేపి తరపున బరిలో దిగిన తాండ్ర వినోద్‌రావు పర్వాలేదనిపించి 1,17,075 ఓట్లు సాధించారు.

**–అక్షర సత్యమైన "నామ సెల్ఫ్ గోల్" కథనం–**

ఖమ్మం పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ విజయదుందుబి మోగిస్తుందని పార్లమెంటు ఎన్నికల్లో "నామ సెల్ఫ్ గోల్ " అంటూ ముందే సంచలన కథనం రాసిన వార్త జాతీయ దినపత్రిక కథనం అక్షర సత్యమైంది. కథనంలో పేర్కొన్నట్టుగానే బీఆర్ఎస్ తరపున ఎమ్మెల్యేలుగా పోటీచేసి ఇటీవల పరాజయం పాలైన వారు, జిల్లా ముఖ్యనేతలు పార్లమెంటు ఎన్నికల్లో నామ గెలుపులో కలిసి రాలేదన్న అంశం నిజమైంది. ఇప్పటికే రెండుసార్లు లోక్‌సభ పక్ష నేతగా కలిసి రాలేదన్న అంశం నిజమైంది. ఇప్పటికే రెండు సార్లు లోక్‌సభ పక్ష నేతగా పనిచేసిన నామ సిట్టింగ్ ఎంపీగా ఉండి కూడా ఇంతగా భారీగా పరాజయం పాలుకావడం పలు విమర్శలకు తావిస్తోంది. మొత్తం 21రౌండ్లలో జరిగిన ఓట్ల లెక్కింపులో కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డికి ఏ ఒక్క రౌండ్‌లోనూ బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు పోటీ ఇవ్వలేకపోవడం గమనార్హం. ప్రతి రౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి స్పష్టమైన మెజారిటీ సాధిస్తూ రికార్డు విజయాన్ని అందుకున్నారు. రఘురామిరెడ్డి విజయం రాష్ట్ర స్థాయిలో చర్చానీయాంశం కావడం గమనార్హం. కాగా కౌంటింగ్ జరుగుతున్న సమయంలో కాంగ్రెస్ అభ్యర్థికి వస్తున్న మెజారిటీని అంచనా వేసిన సిట్టింగ్ ఎంపీ నామ నాగేశ్వరరావు కౌంటింగ్ కేంద్రం నుండి మధ్యలోనే వెళ్లిపోయారు.

**– పోస్టల్ బ్యాలెట్లలో బీఆర్ఎస్ కన్నా బీజేపీకే ఎక్కువ –**

మంగళవారం వెల్లడించిన పార్లమెంటు ఫలితాల్లో ఒక ఆసక్తికర అంశం వెలుగు చూసింది. ప్రధానంగా తొలుత బ్యాలెట్ సీట్లు ఓట్లు లెక్కింపులో మొత్తం 11,151ఓట్లు పోస్టల్ బ్యాలెట్లు రాగా అందులో బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు కన్నా బీజేపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు ఎక్కువగా పోల్ కావడం ఆసక్తిగా మారింది. పోస్టల్ బ్యాలెట్లలో అత్యధికంగా కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామిరెడ్డికి 7,326ఓట్లు పోల్ కాగా, రెండో స్థానంలో బీజేపి అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు 1561 ఓట్లు పోలయ్యాయి. మూడో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థి నామ నాగేశ్వరరావుకు 1,490 ఓట్లు పోలయ్యాయి. మిగిలిన ఓట్లలో నోటాకు 125 ఓట్లు పోల్ కాగా, 150 ఓట్లు చెల్లకుండా పోయాయి. 300 ఓట్లను తిరస్కరించారు. మిగిలిన ఓట్లు స్వతంత్రులకు పోల్ అయ్యాయి.

**– 13 రోజుల్లోనే అన్నీ తానై –**

కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి గెలుపులో జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కేంద్ర మాజీ మంత్రి ఎంపీ రేణుకాచౌదరి, సిపిఐ(ఎం), సిపిఐ పార్టీల మద్దతుతో పాటు ఏడు నియోజకవర్గాల ఎమ్మెల్యేలు కూనంనేని సాంబశివరావు, జారె ఆదినారాయణ,రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కాంగ్రెస్ ముఖ్య నేతలు తదితరుల సమన్వయంతో కేవలం 13రోజుల్లోనే ప్రచారాన్ని పతాక స్థాయిలో నిర్వహించి కాంగ్రెస్ శ్రేణులను ఐక్యం చేసి రఘురామిరెడ్డికి సంచలన విజయాన్ని అందించారు. ఇందులో ప్రధాన పాత్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిదేనని చెప్పడంలో అతిశయోక్తి లేదు. ఖమ్మంలో కాంగ్రెస్ గెలుపుతో కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు.

**– రౌండ్ల వారీగా కాంగ్రెస్ అభ్యర్థి సాధించిన ఓట్లు –**

ఖమ్మం ఎంపీ అభ్యర్థిగా విజయం సాధించిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురామిరెడ్డి విజయం అద్యంతం నల్లేరు మీద నడకలా సాగింది. తొలి రౌండ్ నుండి 21 రౌండ్ల వరకు సాగిన కౌంటింగ్‌లో ప్రతిరౌండ్‌లోనూ కాంగ్రెస్ అభ్యర్థి తిరుగులేని ఆధిపత్యాన్ని కొనసాగించారు. ఏదశలోనూ ఓట్ల మెజారిటీ తగ్గకుండా తన గెలుపును రౌండ్ రౌండ్‌కు పెంచుకుంటూ అపూర్వ విజయాన్ని అందుకున్నారు. ఖమ్మం, పాలేరు, మధిర, కొత్తగూడెం, వైరా, అశ్వారావుపేట,సత్తుపల్లి నియోజకవర్గాల్లో ప్రతి చోటా తిరుగులేని జైత్రయాత్రను కొనసాగించిన రఘురామిరెడ్డి తన తొలి ప్రయత్నంలోనే సంచలన విజయంతో పార్లమెంటులో అడుగుపెట్టారు.

కాగా తన గెలుపులో భాగస్వాములైన ముగ్గురు మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి, తుమ్మల,

వామపక్షాలు, టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలకు పేరు పేరునా ఎంపీ రామ సహాయం రఘురామిరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు ఎమ్మెల్సీ కౌంటింగ్

**(మొదటి పేజీ తరువాయి..)**

మే 27న పోలింగ్ జరిగిన సంగతి తెలిసిందే. పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో 12 జిల్లాలు ఉన్నాయి. పోలింగ్ రోజున 3,36,013 మంది పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కౌంటింగ్ గాను నల్లగొండలోని దుప్పలపల్లి గోదాంలో నేడు ఉదయం ఎనిమిది గంటలకు కౌంటింగ్ ప్రారంభం కానుంది. 12 జిల్లాల్లో 605 పోలింగ్ కేంద్రాల్లో పోలింగ్ నిర్వహించారు. కౌంటింగ్‌ను మూడు విడతల్లో లెక్కింపు పూర్తయ్యేసరికి మూడు రోజులు పట్టే అవకాశం కనిపిస్తుంది. ఈ క్రమంలో అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. ఓట్లకు సంబంధించి బ్యాలెట్ బాక్కులను తెచ్చి 25 ఓట్లకు ఒక కట్ట కడతారు. ఆ తర్వాత డ్రమ్ముల్లో వేసి అన్ని కట్టలను కలుపుతారు.ఈ కట్టలు కట్టేందుకు ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు సమయం తీసుకుంటుంది. కౌంటింగ్‌గాను 96 టేబుల్స్ను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క టేబుల్‌పై 1000 ఓట్లు పెట్టి లెక్కిస్తారు. ముందుగా మొదటి ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఇది పూర్తయ్యేసరికి అర్ధరాత్రి అయ్యే అవకాశం లేకపోలేదు. పోలైన ఓట్లలో చల్లని ఓట్లను తీసివేసి చెల్లిన ఓట్లను లెక్కిస్తారు. చెల్లిన ఓట్లను బట్టి ఎన్ని ఓట్లు వస్తే గెలుస్తారో లక్ష్యాన్ని నిర్ణయిస్తారు. చెల్లిన ఓట్లు 100 ఉంటే అందులో సగం 50 ఓట్లు కాగా 51 ఓట్లు వచ్చిన అభ్యర్థిని గెలిచినట్లుగా ప్రకటిస్తారు. మొదటి ప్రాధాన్యతో ఓట్లలో అలా రాకపోతే రెండు ప్రాధాన్యత ఓట్లను లెక్కిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ గాను 2,800 సిబ్బందిని నియమించారు. 1100 కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ అసిస్టెంట్లు, 37 మంది ఏఆర్వోలు, 40 మంది తహసిల్దార్లను నియమించారు. అదేవిధంగా 12 జిల్లాల నుంచి మరో 300 మంది సిబ్బందిని రప్పిస్తున్నారు. మున్సిపల్ సిబ్బంది, కూలీలను అదనంగా మరో 300 మందిని కౌంటింగ్ నిమిత్తం ఉపయోగించనున్నారు. విద్యుత్తు, పోలీస్, ఫైర్ సిబ్బందిని కూడా అందుబాటులో ఉంచారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. నలుగురు ఐదుగురు కలిసి ఒకచోట ఉండవద్దు. 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కౌంటింగ్‌కు సంబంధించి శిక్షన అధికారులు సిబ్బందికి ఇచ్చారు. కౌంటింగ్ నియమ నిబంధనలు పాటించేలా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. మొదటి ప్రాధాన్యత ఓట్ల ద్వారా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థుల్లో గెలుపు కోసం నిర్ణయించిన టార్గెట్ ఓట్లు ఎవరకి రాకపోతే మొదటి ప్రాధాన్యత ఓట్లలో తక్కువ ఓట్లు వచ్చిన చివరి అభ్యర్థిని ఎలిమినేట్ చేస్తారు. ఎలిమినేట్ అయిన ఆ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఇచ్చిన ఓటర్లు రెండో ప్రాధాన్యత ఏఏ అభ్యర్థులకు ఇచ్చారో చూసి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు మొదటి ప్రాధాన్యతలో వచ్చిన ఓట్లకు కలుపుతారు. కలపగా రెండో ప్రాధాన్యత ఓట్లకు కలుపుతారు. కలపగా రెండో ప్రాధాన్యత ఓట్లతో టార్గెట్ వస్తే గెలిచినట్లు అధికారులు ప్రకటిస్తారు. అప్పటికి గెలుపుకు అవసరమైన ఓట్లు ఎవరికి రాకపోతే తర్వాత తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేసి ఆయనకు మొదటి ప్రాధాన్యత ఓట్లు వేసిన వారు రెండో ప్రాదాన్యత ఎవరికిచ్చారో చూసి ఆ ఓట్లను ఆయా అభ్యర్థులకు కలుపుతారు. అయినప్పటికీ గెలిచేందుకు ఓటు సరిపడా రాకపోతే తక్కువగా ఓట్లు వచ్చిన అభ్యర్థులను ఎలిమినేట్ చేసుకుంటూ వెళ్తూ గెలుపు టార్గెట్ వచ్చేంతవరకు రెండో ప్రాధాన్యత ఓట్ల లెక్కింపును కొనసాగిస్తారు. ఈ ప్రక్రియ అంతా ముగిసేసరికి రెండు నుంచి మూడు రోజుల సమయం తీసుకుంటుంది. ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ నిబంధనల ప్రకారం కౌంటింగ్ సజావుగా జరిగేందుకు అధికారులు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నారు. ఎన్నికల సిబ్బంది గంట ముందుగానే కౌంటింగ్ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ముందుగా బండిల్స్ కడతారు. ఆ తర్వాత కౌంటింగ్ ప్రారంభించి ఫలితాలను తెలుసుకోవాలంటే సమయం పడుతుంది. మొదటి ప్రాధాన్యత ఓట్ల లెక్కింపు పూర్తవుతే కానీ ఫలితాలను తెలుసుకోవచ్చు. పది రోజులుగా పోటీ చేసిన అభ్యర్థులు ఉత్కంఠతతో ఉన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేష్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిల మధ్య ప్రధాన పోటీ జరిగిన సంగతి తెలిసిందే. రెండు రోజుల్లో అభ్యర్థుల ఉత్కంఠతకు తెరపడనుంది.

# ఏజెన్సీలో కాంగ్రెస్ హవా

**(మొదటి పేజీ తరువాయి..)**

అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో సీతారాంనాయక్‌కు10,294, కవితకు 19406, బలరాంనాయక్‌కు 53,637 ఓట్లు లభించాయి. మొత్తంగా పార్లమెంట్ పరిధిలో బీజేపీ అభ్యర్థికు 1,10,444 ఓట్లు బీఆర్ఎస్ అభ్యర్థికి 2,63,609, కాంగ్రెస్ అభ్యర్దికు 6,12,774 ఓట్లు లభించాయి. మొత్తం ఈ పార్లమెంట్ పరిదిలో 11,08,984 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. భద్రాచలం అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్ది డా.తెల్లంకు 53,252 ఓట్లు లభించాయి. కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీర య్యాకు 47,533 ఓట్లు వచ్చాయి. దీంతో డా.తెల్లం 5,719 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే అసెంబ్లీ ఎన్నికల అనంతరం డా.తెల్లం బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. కాగా ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్ది బలరాం నాయక్ 34,231 ఓట్ల ఆధిక్యం లభించడం గమనార్హం. పినపాక అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లుకు 90,510 ఓట్లు వచ్చాయి. బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావుకు 56,004 ఓట్లు వచ్చాయి. ఇక్కడ జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పాయం వెంకటేశ్వర్లు 34,506 ఓట్లు మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాగా ఈ ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు ఈ సారి 49,319 ఓట్లు లభించడం గమనార్హం. కాంగ్రెస్‌కు ఓట్లు భారీగా పెరిగాయి. ఇల్లందు నియోజకవర్గంలో గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్యకు 1,09,171 ఓట్లు రాగా బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు 51,862 ఓట్లు లభించాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కనకయ్య ఈ నియోజకవర్గం నుంచి 57,309 ఓట్లు ఆధిక్యత సాధించారు. కాగా .. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థి బలరాంనాయక్‌కు 59,299 ఓట్లు లభించడం గమనార్హం.

## ప్రశాంతంగా ముగిసిన ఎన్నికల కౌంటింగ్

**ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:**

పార్లమెంట్ ఎన్నికల్లో చివరి అంకమైన ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గంలో ప్రశాంతంగా ముగిసింది. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఖమ్మం,పాలేరు, వైరా, మధిర, సత్తుపల్లి, అశ్వారావుపేట, కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ల పరిధిలో పొలైన ఓట్లను ఖమ్మం రూరల్ మండలం, పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన లెక్కింపు కేంద్రాల్లో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ మంగళవారం లెక్కింపు జరిపారు. ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ వి.పి,గౌతమ్ పర్యవేక్షణలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా, సహాయ రిటర్నింగ్ అధికారులు ఆదర్శ్ సురభి, బి.సత్యప్రసాద్, డి.మధుసూదన్ నాయక్, వేణుగోపాల్, ఎం.రాజేశ్వరి, గణేష్,రాజేందర్,మధులు ఇతర ఉన్నతాధికారులు కౌంటింగ్ ప్రక్రియ పర్యవేక్షణ జరిపారు. ఎన్నికల సాదారణ పరిశీలకులు డా.సంజయ్ జి.కోల్టే లెక్కింపు పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్‌లు ఓట్ల లెక్కింపు తీరును నిశితంగా పరిశీలించారు. ముందస్తు పకడ్బందీ ప్రణాళికతో చేసిన ఏర్పాట్లతో ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా ఓట్ల లెక్కింపు ప్రక్రియసాఫీగా పూర్తయింది. ఉదయం5.00గంటల నుండే కౌంటింగ్ కోసం సన్నాహాలు చేపట్టారు. ఎన్నికల పరిశీలకులు అభ్యర్దులు, వారి ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూంలు తెరవడం, కౌంటింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ నిర్వహించి ఆ జాబితా ప్రకారంగా సిబ్బందిని ఆయా టేబుళ్ల వద్ద ఓట్ల లెక్కింపు బాధ్యతలు కేటాయించారు. ఈవిఎంలలో నమోదైన ఓట్లను లెక్కిస్తూ రౌండ్ల వారీగా ఫలితాలను వెల్లడించారు. ముందస్తుగానే టేబుళ్ల వారీగా కౌంటింగ్ సూపర్‌వైజర్లు, సహాయకులు, సూక్ష్మ పరిశీలకులతో పాటు స్ట్రాంగ్ రూంల నుండి వెంట వెంట ఈవిఎంలను కౌంటింగ్ హాళ్లకు తరలించేలా అవసరమైన సిబ్బందిని ఏర్పాటు చేశారు.మొత్తం 35 మంది అభ్యర్దులు పోటీ చేయగా ఒక్కో అభ్యర్థి వారీగా పోల్ అయిన ఓట్ల వివరాలను ప్రకటించారు. ఖమ్మం ఆసెంబ్లీ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు 20 రౌండ్లలో పాలేరు 21 రౌండ్లు, వైరా 18 రౌండ్లు,మధిర 19 రౌండ్లు, సత్తుపల్లి 21రౌండ్లు, అశ్వారావుపేట 13 రౌండ్లు కొత్తగూడెం అసెంబ్లీ సెగ్మెంట్ 18 రౌండ్లలో పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో కౌంటింగ్ జరిపిన మీదట రిటర్నింగ్ అధికారి కలెక్టర్ తుది పలితాలను అధికారికంగా ప్రకటించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసిన రామ సహాయం రఘురాంరెడ్డికి పోస్టల్ బ్యాలెట్లను కలుపుకుని మొత్తం 766929 ఓట్లురాగా, రెండవ స్థానంలో నిలిచిన భారత రాష్ట్ర సమితి అభ్యర్థి నామ నాగేశ్వరరావుకి 299082 ఓట్లు పోల్ అయ్యాయి. దీంతో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డి 467847 ఓట్ల మెజారిటీతో గెలు పొందారని రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. ఖమ్మం పార్లమెంటు అభ్యర్థిగా రామసహాయం రఘురాంరెడ్డి పరిశీలకుల సమక్షంలో రిటర్నింగ్ అధికారి ద్రువీకరణపత్రాన్ని అందజేశారు. కౌంటింగ్ సిబ్బందితో పాటు వివిధ బాధ్యతలు నిర్వర్తించిన సిబ్బందికి ఎంట్రీ పాసులు జారీ చేసినప్పటికి వారిని క్షుణ్ణంగా తనిఖీలు చేసి కౌంటింగ్ విధులకు పంపించారు. ఎలాంటి ఆటంకాలు లేకుండా జిల్లాలో ఎన్నికలను సాఫీగా నిర్వహించడానికి సహకరించిన వారందరికి రిటిర్నింగ్ అధికారి వి.పి.గౌతమన కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికలను విజయవంతంగా నిర్వహించేందుకు అంకిత భావంతో పనిచేసిన అధికారులు సిబ్బందిని రిటర్నింగ్ అధికారి అభినందించారు.

# మీరే చంపి మీరే కేసులు పెడతారా

### - కాంగ్రెస్ గుండాల హత్య రాజకీయాలు -పార్టీ అండగా ఉంటుందని భరోసా
### -ఈర్యా అంత్యక్రియలకు ఆర్థిక సాయం -మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్



*రఘునాథపాలెం, జూన్ 4, ప్రభాతవార్త:* హత్య రాజకీయాలు సంస్కృతి మంచి పద్దతి కాదని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామాన్ని సందర్శించారు. సోమవారం స్వల్ప భూ వివాదం ఘటన ఆసరాగా తీసుకొని కాంగ్రెస్ గుండాల దాడిలో హత్యకు గురైన ఈర్య కుటుంబాన్ని స్వయంగా వెళ్లి పరామర్శించారు. తొలుత ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చురీలో ఉన్న మృతదేహాన్ని పరిశీలించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాధిత కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అతని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం ధైర్యం చెప్పి అన్ని విధాల ఆదుకుంటామని బాధపడవద్దని హామీ ఇచ్చారు. ఈ తరహాలో ప్రత్యక్ష దాడులకు దిగుతూ హత్య రాజకీయాలకు ఆద్యం పోసే సంస్కృతి విడనాడాలని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వం హాయంలో అభివృద్ధిపై దృష్టి పెట్టామని కాంగ్రెస్ వచ్చాక ప్రభుత్వం బెదిరింపులు జరుగుతున్నాయన్నారు. తక్షణమే హంతకులపై చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం పువ్వాడ ఆర్థిక సాయాన్ని నగదు రూపంలో అక్కడిక్కడే అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పగడాల నాగరాజు, మండల పార్టీ అధ్యక్షులు అజ్మీర వీరునాయక్, కర్నాటి కృష్ణ, కూరాకుల వలరాజు, జ్యోతిరెడ్డి, చెరుకూరి ప్రదీప్‌కుమార్, కన్నం ప్రసన్న కృష్ణ, రుద్రాగాని ఉపేందర్, తోట వీరభద్రం బిక్కసాని జస్వంత్, మొక్కల రాజేష్, కొత్త వెంకటేశ్వరరావు, మోతారపు సుధాకర్, రవినాయక్, సురేష్, మోహన్‌రావు, దేవభక్తుల కిషోర్, ఫిరోజ్, రామాంజనేయులు, ఆశోక్, అబ్బాస్, వెంకట్, రవి, రాములు, రాజు, సూర్య, నందయా, సైదా, నాగు, లక్ష్మణ్, వెంకన్న, రమేష్, సకీన, ఉస్మాన్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## బలరాంనాయక్ గెలుపు పట్ల హర్షం
### -వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు





*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :* మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచిన మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంలో భద్రాచలంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. పాత మార్కెట్‌లో వర్తకసంఘం సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కలిగినీడి వినోద్‌కుమార్ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా పోరిక బలరాంనాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధిక సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సంబరాలు

*కాటారం, జూన్ 4, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో పెద్దపల్లి పార్లమెంట్ ఎంపి కాంగ్రెస్ అభ్యర్థి గెలుపొందడం పట్ల కాటారం మండల కాంగ్రెస్ నాయకులు ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ..రాష్ట్రంలోని పలు ఎంపీ సీట్ల విషయంలో అనేక మంది ప్రగాల్భాలు పలికిన చివరికి ప్రజలు ప్రజా తీర్పును ఇచ్చారని అన్నారు. మంచి మెజార్టీతో పెద్దపల్లి ఎంపిగా గడ్డం వంశీకృష్ణను ఆశీర్వదించారని అన్నారు. ఇందులో భాగంగా కాటారం ప్రధాన కూడలిలో భారీ బాణాసంచా పేల్చి సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, చీమల వెంకటస్వామి, తెప్పెల దేవేందర్ రెడ్డి, అంగజాల అశోక్ కుమార్, జాడీ మహేశ్వరి-రమేష్, కుంభం స్వప్న-రమేష్ రెడ్డి, ఎలుబాక సుజాత, చీమల రాజు, కొట్టె శ్రీహరి, భూపెల్లి రాజు, కుమ్మరి అశోక్, పూసాల శశీ, మేడిపల్లి కిరణ్, మంత్రి నరేష్, మంత్రి ప్రభాకర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీసీసీ ఇంచార్జ్ డివిజనల్ మేనేజర్‌గా బీ.దావీద్



*భద్రాచలం, ప్రభాతవార్త :* భద్రాచలం జీసీసీ కార్యాలయం ఇంచార్జ్ డివిజనల్ మేనేజర్‌గా బీ.దావీదు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో జీసీసీ మేనేజర్‌గా విధులు నిర్వహించిన విజయ్‌కుమార్ గత నెల 29వ తేదీన ఉద్యోగ విరమణ పొందడంతో ఆ స్థానంలో గిరిజన కో.ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్న బీ.దావీదు ఇంచార్జ్ డీసీసీ డీఎంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా టీజీజీసీసీ ఎంప్లాయిస్ యూనియన్ ప్రెసిడెంట్ బీ.దీపాలాల్, గౌరవ అధ్యక్షుడు ఎం.భూషయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్ ఎం.వెంకటరాజంలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## పవన్ కళ్యాణ్ జన సైనికుల సంబరాలు

*కాటారం, జూన్ 4, ప్రభాతవార్త*

ఏపి అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన పార్టీ అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడం పట్ల జనసైనికులు, పవన్ కళ్యాణ్ అభిమానులు కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలో ఘనంగా సంబరాలు నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా టపాసులు పేల్చి, కేక్ కట్ చేయడంతో పాటు వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పిఠాపురం నియోజకవర్గం నుండి జనసేన అధినేత, తమ అభిమాన నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ అఖండ మెజార్టీతో గెలుపొందడంతో పవన్ కళ్యాణ్ అభిమాన సేవా సంఘం తరపున సంబరాలను ఘనంగా నిర్వహించుకున్నారు. పవన్ కళ్యాణ్ గెలుపుతో వారి ఆనందానికి అవదులు లేకుండా పోయాయి. కార్యక్రమంలో జనసేన, పవన్ కళ్యాణ్ అభిమాన నాయకులు కుమ్మరి వెంకటేష్, జాడీ రాజేష్, కాసగాని శషీ కుమార్, కుమ్మరి రజనీకాంత్, జక్కు రాజేష్, కాల్వ రాజశేఖర్, పోలోజు అవినాష్, చారి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### చెట్టును ఢీకొన్న టిప్పర్ : ఇరువురికి తీవ్ర గాయాలు



*కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:* టిప్పర్ చెట్టును ఢీకొనడంతో ఇరువురు వ్యక్తులు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద మంగళవారం చోటుచేసుకుంది. అందుకు సంబంధించిన వివరములు స్థానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. టిప్పర్ గార్లలో ఆగిపోయి ఉండగా మెకానిక్,




డ్రైవర్ రిపేర్ చేసుకొని ఖమ్మం తిరిగి వెళ్తుండగా గేదెలను తప్పించబోయి అదుపుతప్పి చెట్టును ఢీకొట్టడం జరిగింది. దీంతో ఈ సంఘటనలో కోదాడకు చెందిన మురళి, సురేష్ లు క్యాబిన్ ముందు భాగంలో ఇరుక్కుపోయారు. స్థానికులు, 108 సిబ్బంది రెండు గంటల పాటు శ్రమించి వారిని బయటికి తీయగా రెండు కాళ్లు తీవ్రంగా నుజ్జు నుజ్జు అయి ఉన్నాయి. దీంతో వారికి కామేపల్లి 108 సిబ్బంది ఈఎంటి బొల్లు లింగ మూర్తి, పైలెట్ రాయల రామారావు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

### గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు..

*కరకగూడెం, ప్రభాతవార్త:*



కరకగూడెం మండలంలోని పలు గ్రామాల్లో ఎస్సై ఎ రాజేందర్ ఆద్వర్యంలో సోమవారం గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించగా. కలవలనాగారం అటవీ ప్రాంతంతో గుడుంబా తయారు చేస్తుండగా, తయారీలో ఉపయోగించే 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేశారు. పోలీసుల దాడులతో గుడంబా తయారీదారులు పరారయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మండలంలో ఎవరైనా గుడుంబా తయారు చేసినా, విక్రయించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు..

### శివాయిగూడెం ఘటనలో హత్యకేసు నమోదు
### బాధ్యులైన నలుగురిని గుర్తించి అరెస్ట్

*రఘునాథపాలెం, జూన్ 4, ప్రభాతవార్త:* భూ వివాదం పరస్పర ఘర్షణ నేపథ్యంలో ఆపేందుకు వెళ్లిన ఓ వ్యక్తి మృతికి కారకులైన వారిలో నలుగురిని గుర్తించి అరెస్ట్ చేశారు. రఘునాథపాలెం మండలం శివాయిగూడెం గ్రామంలో ఈ నెల రెండో తేదిన ఈర్య అనే గిరిజన రైతు మృతి చెందాడు. ఈ ఘటనలో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రధానంగా గ్రామంలో తేజావత్ హాతీరం, మూడు లాల్‌సింగ్ ఇరువురి మద్య చోటు చేసుకున్న ఘర్షణ వల్ల అడ్డుగా వెళ్లిన ఈర్య గాయపడ్డ విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఈర్యను బలంగా నెట్టి చాతి మీద గుద్దడం వల్ల కిందపడి తనకు బలమైన గాయం అయి అక్కడక్కడే మృతి చెందాడు. పోలీసులు విచారణలో వాస్తవ పరిస్థితుల్లో పరిశీలించిన అనంతరం కుటుంబసభ్యుల ఫిర్యాదు స్వీకరించారు. దీనికి బాధ్యులైన నలుగురిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ చేసిన అనంతరం న్యాయమూర్తి ఎదుట హాజరుపర్చడంతో రిమాండ్‌కు తరలించారు. రఘునాథపాలెం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ తుమ్మలపల్లి శ్రీహరి పర్యవేక్షణలో ఎస్సై పోగుల సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.




## తెలంగాణలో బీజేపీ పాగా

### -రెట్టింపు అయిన బీజేపీ ఎంపీ సీట్లు

### -మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ లేదని మాట్లాడిన కాంగ్రెస్ మంత్రుల అహంకారిత మాటలకు లోక్‌సభ ఎన్నికల ఫలితాలు సమాధానం చెప్పాయని బీజేపీ భద్రాచలం మండల అధ్యక్షుడు ములిశెట్టి రామ్మోహన్‌రావు పేర్కొన్నారు. మంగళవారం లోక్‌సభ ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలో 8 స్థానాలు గెలవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామ్మోహన్‌రావు మాట్లాడుతూ .. ఎమ్మెల్యే ఎన్నికల్లో కామారెడ్డిలో తాజా, మాజీ సీఎంలను ఓడగొట్టిన ఘనత బీజేపీదని, అదేవిధంగా గతంలో 4 లోక్‌సభ స్థానాలు ఉన్న బీజేపీ రెట్టింపు అయ్యి 8 స్థానాలకు చేరుకుందని, ముఖ్యంగా ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సొంత లోక్‌సభ స్థానం అయిన మల్కాజ్‌గిరిలో కాషాయ జెండా ఎగిరిందని ఉద్ఘాటించారు. రాను రాను తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పాగా వేయడం ఖాయమని జోష్యం చెప్పారు. ఈ సందర్భంగా బీజేపీ లోక్‌సభ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిన కార్యకర్తలందరికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## తెలంగాణ టీడీపీలో జోష్ నింపిన ఆంధ్ర ఫలితాలు

### -కూటమి గెలుపుతో భద్రాద్రిలో సంబురాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



అన్ని సర్వేలను తలకిందులు చేస్తూ ఆంధ్ర ప్రజలు ఇచ్చిన తీర్పుతో తెలంగాణ తెలుగుదేశం కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొందని, గత నెల 13వ తేదీన జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో తెలుగుదేశం నేతృత్వంలో ఏర్పడ్డ కూటమి అఖండ విజయాన్ని సాధించి అధికార వైసీపీని మట్టి కరిపించే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి బాటలు వేయడంతో ఘనంగా ఉత్సవాలు నిర్వహించుకోవడం జరిగిందని తెలుగుదేశం పార్టీ భద్రాచలం పట్టణ అధ్యక్షుడు ఎస్కే అజీమ్ అన్నారు. ఈ సందర్భంగా అజీమ్ మాట్లాడుతూ .. ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్తుకు ఓటు వేశారని, అందులో భాగంగానే కూటమి ఎవరు ఊహించని అద్భుత విజయాన్ని సాధించిందని అన్నారు. ఈ నెల 9వ తేదీన నారా చంద్రబాబు నాయుడు నాలుగవ సారి ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసి చరిత్ర సృష్టించబోతున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్‌లో అధికారంతో పాటు కేంద్రంలో కూడా కీలక భూమిక పోషించబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ వేడుకలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ఎటపాక మండల తెలుగుదేశం నాయకులు ముప్వ శ్రీనివాస్, కొడాలి శ్రీను, కంభంపాటి సురేష్‌కుమార్, కుంచాల రాజారాం, తాళ్లూరి చిట్టిబాబు, అబ్బినేని శ్రీనివాసరావు, కోనేరు రాము పాల్గొన్నారు.

## నాగినేని ప్రోలులో టీడీపీ, జనసేన కూటమి సంబరాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:



నాగినేని ప్రోలు రెడ్డిపాలెం గ్రామంలో ఆంధ్రాలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి విజయాన్ని నమోదు చేసుకున్న సందర్భంగా 5 కేజీల కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు.

## ఎంపీ ఫలితాల్లో భద్రాచలం నుంచి అత్యధిక మెజార్టీ రావడం పట్ల ఎమ్మెల్యే హర్షం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



లోక్‌సభ ఎన్నికల్లో మహబూబాబాద్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేసిన మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాంనాయక్‌కు భద్రాచలం అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి 35వేలకు పైగా మెజార్టీ రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. ఓటర్లు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ప్రథమ ప్రాధాన్యత ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గంలో కష్టపడి ఇంతటి భారీ మెజార్టీ అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు, ప్రజా ప్రతినిధులకు, కార్యకర్తలకు, మిత్రపక్షాలకు, పార్టీల అభిమానులకు అభినందనలు తెలియజేశారు.

## ఈటెల గెలుపు పట్ల ముదిరాజుల సంబురాలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానం నుంచి బీజేపీ పార్టీ తరుపున పోటీ చేసి గెలుపొందిన ఈటెల రాజేందర్‌కు శుభాకాంక్షలు తెలుపుతూ భద్రాచలం ముదిరాజ్ సంఘం నాయకులు మంగళవారం పట్టణంలోని తాతగుడి సెంటర్‌లో సంబురాలు నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాగం నిర్మలనందం మాట్లాడుతూ .. నరేంద్రమోడీ నాయకత్వంలో ఏర్పాటు చేసే ప్రభుత్వంలో ఈటెల రాజేందర్‌ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి, బోయిన శ్రీనివాసరావు, పాండవుల చిన్నారావు, సోయిబోయిన అర్జున్, చుక్క మాధవరావు, ఆత్మకూరు రమేష్, పసుపులేటి నాగార్జున, బందారు రాజశేఖర్, రొయ్యల వెంకట్రావు, కొండా రాజు, మేకల మల్లయ్య, పిల్లి రామకృష్ణ, అక్కల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## బలరాంనాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన చీమలమర్రి

చర్ల, ప్రభాతవార్త :



మహబూబాబాద్ పార్లమెంట్ స్థానంలో కాంగ్రెస్ పార్టీ తరుపున బరిలో నిలిచి అత్యధిక మెజార్టీతో గెలపొందిన మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాంనాయక్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చీమలమర్రి మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ సందర్భంగా కష్టపడి పనిచేసిన కార్యకర్తలందరికి అభినందనలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఆంధ్రలో కూటమి విజయం పట్ల సంబురాలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఇటీవల జరిగిన ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో తెలుగుదేశం కూటమి విజయం సాధించడం పట్ల దుమ్ముగూడెం మండలం తెలుగుదేశం పార్టీ శ్రేణులు మంగళవారం సంబురాలు చేసుకున్నారు. లక్ష్మీనగరంలోని టీడీపీ పార్టీ జెండా దిమ్మ వద్ద కేక్‌ను కట్ చేసి స్వీట్లను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కొమరం దామోదర్‌రావు, కెల్లా వేణుగోపాల్, పలువురు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా సీఆర్పీఎఫ్ 81వ బెటాలియన్ ఆవిర్భావ వేడుకలు

చర్ల ప్రభాతవార్త:



మంగళవారం ఎస్ఎన్ పురంలో ఉన్న 81 బెటాలియన్ సీఆర్పీఎఫ్ క్యాంపు ప్రాంగణంలో 81 బెటాలియన్ యొక్క 39వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా దేశం కోసం అమరులైన ఈ బెటాలియన్‌లోని వీర జవాన్లను స్మరించుకుని నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెటాలియన్ సిబ్బంది అందరినీ ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ బెటాలియన్ 4 జూన్ 1985న మొకమఘాట్(బీహార్)లో స్థాపించబడిందని తెలిపారు. అప్పటి నుండి ఈ బెటాలియన్ దేశంలోని అంతర్గత భద్రత, శాంతిని కాపాడటం కోసం భారతదేశంలోని వివిధ మారుమూల, సవాలు ప్రాంతాలలో నిరంతరం సేవలందించింది. ఈ బెటాలియన్‌లోని ప్రతి సైనికుడు భవిష్యత్తులో కూడా దేశానికి సేవ చేయడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాడు.

## పుట్ట సుధాకర్‌యాదవ్ గెలుపు పట్ల అభినందనలు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో మైదుకూరు నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసిన మాజీ టీటీడీ చైర్మన్ పుట్ట సుధాకర్‌యాదవ్ విజయం సాధించడం పట్ల దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామం పట్ల టీటీడీ హెచ్‌డీపీపీ ధర్మాచార్య, స్థానిక కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డి చరవాణి ద్వారా ఆయనకు శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఎమ్మెల్యే ద్వారా వచ్చిన తిరుమల దర్శనం సిఫార్సు లేఖలు ఆమోదించే విధంగా కృషి చేయాలని, తిరుమల వచ్చే భక్తులకు టోకెన్ల జారీ విషయంలో గతంలో తీవ్ర జాప్యం జరిగిందని, సర్వదర్శనం గదులలో ఉండే భక్తులకు, పాలు అల్పాహారం అందించే విధంగా తెలుగుదేశం ప్రభుత్వం కృషి చేయాలని చరవాణి ద్వారా ఆయనకు తెలిపారు.

## బత్తిన శ్రీనివాస్‌కు మాతృ వియోగం

సారపాక ప్రభాతవార్త:

బూర్గంపహాడ్ మండలం సారపాక వాసి చంద్రుగొండ ఇంచార్జి ఎంపీడీఓగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఆళ్ళపల్లి మండల ఎంపీఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న బత్తిన శ్రీనివాస్ తల్లి బత్తిని సుగుణ(75) మంగళవారం మృతి చెందారు. సుగుణకు నలుగురు కుమారులతో నాగప్రసాద్ ఐటీసీ ఉద్యోగి కాగా మిగతా ఇద్దరు కుమారులు ఐటీసీలో ఒక కుమార్తె వరంగల్‌లో స్థిర పడ్డారు. సుగుణ భర్త బత్తిన జానకిరామయ్య 1980వ సంవత్సరంలో బూర్గంపహాడ్ సమితీ కార్యాలయంలో 4వ తరగతి ఉద్యోగిగా విధులు నిర్వహిస్తూ తనతోటి 4వ తరగతి ఉద్యోగులు ఇరిగేషన్ శాఖ, విద్యుత్ శాఖ, ఆరోగ్య శాఖ కుటుంబాలకు సుమారు సారపాక తాళ్ళగుమ్మూరు సుమారు 60 కుటుంబాలకు ఇళ్ళ స్థలాలు సాధించడంలో జానకిరామయ్య చురుకైన పాత్ర పోషించారు. నాల్గవ తరగతి ఉద్యోగికి భార్యగా ఐదుగురు సంతానాన్ని పెంచి పోషించిన నేడు ఉద్యోగస్తులుగా తీర్చిదిద్దిన తీరును అందరికీ ఆదర్శంగా బత్తిన సుగుణ నిలిచారు. ఆమె పార్థీవ దేహానికి నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బెల్లంకొండ రామారావు, బెల్లంకొండ ప్రసాద్, గోనే దారుగ, బెల్లంకొండ వాసుదేవరావు, మాజీ ఎంపీటీసీ రోషిరెడ్డి, బాలి శ్రీవారి, ఐటీసీ ఉద్యోగులు ఉన్నారు.

## బలరాముని గెలుపుతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు

బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

మహబూబాబాద్ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బలరాం నాయక్ గెలుపుతో మండలంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. భారీ మెజారిటీ సాధించటం నాయకులు, కార్యకర్తలు వాడ వాడల సంబరాలు జరుపుకున్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

# మధిరలో అంబరాన్నంటిన టీడీపీ, జనసేన సంబరాలు

మధిరరూరల్, జూన్ 4, (ప్రభాతవార్త):

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి విజయం సాధించటం పట్ల మధిరలో టీడీపీ, జనసేన పార్టీలు నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. స్థానిక టీడీపీ కార్యాలయంలో వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ వాసిరెడ్డి రామనాథం మాట్లాడుతూ ఏపీలో ఎన్డీయే కూటమిని గెలిపించిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు.




చంద్రబాబు నాయకత్వంలో ఏపీలో జనరంజకమైన పరిపాలన రానున్నదని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామనాథంను వంగవీడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మల్లాది హన్మంతరావు, వేమూరి సునీల్, అనుమోలు సతీష్, వట్టికొండ



నాగేశ్వరరావు, గుర్రం సుబ్బారావు, పగిడిపల్లి భద్రయ్య, గుడిద వెంకటేశ్వరరావు, కృష్ణ, బొగ్గుల రామిరెడ్డి, భూక్యా విజయ్, బాణావత్ శ్రీను, గోపి, మోచర్ల సురేష్ పాల్గొన్నారు. ఏపీలో ఎన్డీయే కూటమి విజయం సాధించటం పట్ల కాంగ్రెస్ కౌన్సిలర్ మల్లాది వాసు ఆధ్వర్యంలో పలువురు నాయకులు సంబరాలు నిర్వహించారు. నృత్యాలు చేస్తూ అలరించారు. అదేవిధంగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చేకూరి శేఖర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు మల్లాది హన్మంతరావు ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి ద్విచక్రవాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఏలూరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకుడు, కౌన్సిలర్ మల్లాది వాసు తన అనుచరులతో కలిసి ర్యాలీలో నృత్యాలు చేశారు. ఈ సంబరాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ట్రాక్టర్లు, కార్లు, బైకులకు జెండాలు కట్టుకొని ర్యాలీ నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో టీడీపీ నాయకులు వంకాయలపాటి వెంకటనాగేశ్వరరావు, చెరుకూరి కృష్ణారావు, యలమంచిలి శివ, దేవభక్తిని వెంకట్, గద్దం రమేష్, వాసిరెడ్డి ఉపేంద్ర, వేల్పుల కొండ, మైనీడి జగన్మోహన్‌రావు, మేడా వెంకటేశ్వరరావు, వనమా వెంకటేశ్వరరావు, మన్నేపల్లి రత్నకుమారి, జమ్ముల కోటేశ్వరరావు, చావా అప్పారావు, కర్నాటి చిన్నశ్రీను, పగిడిపల్లి కాశీరావు, నిడమానూరి సాయి పాల్గొన్నారు.

## బీజేపీ, జనసేన సంబరాలు

మధిరరూరల్, జూన్ 4, (ప్రభాతవార్త):

కేంద్రంలో బీజేపీ పార్టీ విజయం సాధించటం పట్ల ఆపార్టీ శ్రేణులు మంగళవారం సాయంత్రం మధిరలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ, జనసేన నాయకులు ఏలూరి నాగేశ్వరరావు, చిలివేరు సాంబశివరావు, రామిశెట్టి నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, గుండా శేఖర్‌రెడ్డి, మర్సకట్ల స్వర్ణాకర్, కాశీరామ్, శివరాజు సుమంత్, సాయి, మాదిరాజు సాయి, దోర్నాల రవీంద్ర, అజయ్, ఆంజనేయులు, కుక్కల రాము,



కనకాచారి, చింటూ, మురళీ, ధనిశెట్టి సంపత్, బొడ్డు సురేష్ పాల్గొన్నారు.

## నేటి నుండి పర్యావరణ దినోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 4, (ప్రభాతవార్త)

మండలంలో నేటి నుండి వారం రోజుల పాటు పర్యావరణ వేడుకలు నిర్వహించనున్నట్లు ఎంపిడివో గోవిందరావు తెలిపారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ నెల 5 నుండి 12 వరకు గ్రామ పంచాయతీలో క్లీన్ అండ్ గ్రీన్ రోజు వారి కార్యక్రమాలు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. 5న ఎంపిడివో కార్యాలయం వద్ద మానవహారం, ప్రతిజ్ఞ, అమృత్‌సరోవర్, కార్యక్రమం పర్యవేక్షణ అలాగే 6న ప్లాస్టిక్ రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఉచిత ప్రచారం, 7న మొక్కలు నాటడం కోసం గుంతలు తీయడం, 8న నాడపు కంపోస్టు గుంతలు రైతులకు అవగాహన, 9న గ్రామీణ పారిశుధ్య కార్యక్రమాలు, రోడ్లను శుభ్రం చేయడం, 10న చెరువు కట్టలపై గుంతలు తీసి మొక్కలు నాటడం, 11న పాఠశాలలు, కార్యాలయాల వద్ద శుభ్రపరుచుట, చివరి రోజు 12న పచ్చదనం పరిశుభ్రతపై, మహిళలకు ముగ్గుల పోటీలు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు ఉంటాయన్నారు. ఇందుకు ఆయా గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులు అప్రమత్తంగా ఉండి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

## గిర్నిబావిలో బిజెపి నాయకుల సంబరాలు

దుగ్గొండి, జూన్ 4, (ప్రభాతవార్త)



నరేంద్రమోడి మూడో సారి ప్రధానిగా గెలుపొందిన సందర్భంగా మండలంలోని గిర్నిబావిలో మంగళవారం బిజెపి నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. అనంతరం టాపాకాయలు పేల్చి స్వీట్లను పంపిణి చేశారు. అన్న లింగన్న, బూసాని రమేష్, అమ్మ తరుణ్, పెంచాల నరేష్, వేమునూరి శ్రావణ్, కందకట్ల శ్రీనివాస్, ఈద సందీప్, కొట్టూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల విజయోత్సవ వేడుకలు

చెన్నారావుపేట, జూన్ 4, (ప్రభాతవార్త)

చెన్నారావుపేటలో బిజెపి శ్రేణులు మంగళవారం విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. లోకసభ ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమి అధిక మెజార్టీ సాధించి మూడోసారి నరేంద్రమోడి ప్రధానిగా అవుతున్న సందర్భంగా వారు హర్షం వ్యక్తం చేశారు. అంతేకాకుండా తెలంగాణ రాష్ట్రంలో సైతం అధికార కాంగ్రెస్ పార్టీకి సమానంగా బిజెపి ఎంపి సీట్లు సాధించడం ఎంతో గర్వకారణమన్నారు. ఆ పార్టీ మండల కన్వీనర్ దామెరుప్పుల శేఖర్, సీనియర్ నాయకుడు వనపర్తి మల్లయ్య, హంస రామకృష్ణల ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణి చేశారు. ప్రధానమోదికి అనుకూలంగా వారు నినాదాలు ఇచ్చారు. తెలంగాణలో వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ ఎన్నికల విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు రావాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సైతం ప్రజలు బిజెపిని ఆదరిస్తున్నారని ఇందుకు తాము కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాజు, విజయ్, శ్రీనివాస్, రమేష్, రాజు, సదర్‌లాల్ పాల్గొన్నారు.

## టిడిపి గెలుపు పట్ల హర్షం

పరకాల, జూన్ 4, (ప్రభాతవార్త)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకోవడం పట్ల పరకాల టిడిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. విజయంతో నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడుకి పరకాల టిడిపి తరుపున పరకాల టిడిపి బాధ్యులు కందుకూరి నరేష్ అభినందనలు తెలిపారు. ఆంధ్ర ప్రజలు అరాచక పాలనకు అంతం పలుకుతూ, అభివృద్ధి పట్ల స్వేచ్ఛ పట్ల తమ ఆకాంక్షను తెలుపుతూ ఏకపక్షంగా తెలుగుదేశం పార్టీకి అపూర్వమైన విజయాన్ని అందించినందుకు ఆంధ్ర ప్రజలకు అభినందనలు తెలిపారు. నేడు జాతీయ స్థాయిలో ఎన్నికల ఫలితాలను చూస్తే తెలుగుదేశం పార్టీ జాతీయ స్థాయిలో మళ్లీ చక్రం తిప్పబోతున్నదని, తెలుగుజాతికి మళ్లీ మంచి రోజులు రాబోతున్నాయని అన్నారు. ఇప్పటికైనా అరాచకాన్ని అహంకారాన్ని అధికార శాశ్వతం అని నమ్మే రాజకీయ నాయకులు ఆ పంతాను వీడి ప్రజాస్వామ్యం విలువలు ప్రజల యొక్క మద్దతు అనేదే శాశ్వతం అనే విషయాన్ని గుర్తు పెట్టుకోవాలని తెలిపారు. .తెలంగాణలో తెలుగుదేశం మళ్లీ పుంజుకుంటుందని, తెలంగాణ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. అభివృద్ధి తప్ప ఏది శాశ్వతం కాదని, భవిష్యత్‌కి అభివృద్ధి ఒక్కటే మార్గమన్నారు.

## పొత్తు ధర్మాన్ని పాటించిన కమ్యూనిస్టులు

### వామపక్షాలతోనే రఘురామరెడ్డికి అత్యధిక మెజార్టీ


బోనకల్, జూన్ 04, (ప్రభాతవార్త)

వామపక్షాలు పొత్తు ధర్మాన్ని పాటించారని, అందుకే మండలంలో పదివేల ఓట్ల మెజార్టీ సిపిఐ, సిపిఎం బలపరిచిన కాంగ్రెస్ అభ్యర్థి రఘురామరెడ్డికి వచ్చిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు అన్నారు. మంగళవారం బోనకల్ మండలంలో ఫలితాల అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రఘురామిరెడ్డి విజయాన్ని గతంలోనే చెప్పామని అన్నారు. మండలంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టకున్న సిపిఐతో పాటు మద్దతు ఇచ్చిన సిపిఎం కార్యకర్తలు, సానుభూతిపరులు పొత్తు ధర్మాన్ని పాటించారన్నారు. అసెంబ్లీ ఎన్నికతో పోలిస్తే బోనకల్ మండలంలో కూటమి అభ్యర్థికి మంచి మెజార్టీ వచ్చిందన్నారు. కిందిస్థాయి కార్యకర్తల కృషి వలనే ఇది జరిగిందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పదిపైగా సీట్లు గెలవాల్సి ఉందని, రెండు సీట్లు కోల్పోవడం బాధాకరమన్నారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై సిపిఐ పోరాడుతుందన్నారు. అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో సిపిఐ పార్టీ కాంగ్రెస్ గెలుపునకు చేసిన కృషికి గాను స్థానిక సంస్థల ఎన్నికల్లో సిపిఐ పార్టీకి మరింత చేయూతనివ్వాల్సిన అవశ్యకత కాంగ్రెస్‌పై ఉందన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, మండల సహాయ కార్యదర్శులు జక్కుల రామారావు, ఆకెన పవన్ తదితరులు పాల్గొన్నారు.

## మధిర సెగ్మెంట్లో కాంగ్రెస్‌కే పట్టం కట్టిన ఓటర్లు

### కాంగ్రెస్ అభ్యర్థికి 63,670ఓట్ల మెజార్టీ

మధిరరూరల్, జూన్ 4, (ప్రభాతవార్త):



ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మధిర సెగ్మెంట్లో కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు పలికారు. మధిర సెగ్మెంట్లో కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డికి 1,14,087ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు 50,617ఓట్లు, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావుకు 9,074ఓట్లు వచ్చాయి. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్కకు 35వేల పైచిలుకు ఓట్ల మెజార్టీ రాగా, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి అదనంగా 28వేల ఓట్లకుపైగా మెజార్టీ రావడం విశేషం. కాగా నామమాత్రపు ప్రభావాన్ని మాత్రమే కలిగి ఉన్న బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావుకు 9,074ఓట్లు రావడం గమనార్హం.

## కాంగ్రెస్, సీపీఐ విజయోత్సవ సంబరాలు



మధిరరూరల్, జూన్ 4, (ప్రభాతవార్త):

ఖమ్మం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి విజయం సాధించటం పట్ల కాంగ్రెస్, సీపీఐ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, సీపీఐ పట్టణ కార్యదర్శి బెజవాడ రవిబాబు, నాయకులు చావా వేణు, శీలం నర్సింహారావు, దారా బాలరాజు, అద్దంకి రవికుమార్, మునుగోటి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఘన విజయాన్ని అందించిన జిల్లా ప్రజలకు అభినందనలు



*కొత్తగూడెం, జూన్ 4 - ప్రభాతవార్త:*
భద్రాద్రి జిల్లా పరిధిలోని ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌లకు ఘన విజయాన్ని అందజేసిన జిల్లా ప్రజలకు, వీరి గెలుపునకు కృషి చేసిన మిత్రపక్ష నాయకులు, కార్యకర్తలకు సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్‌పాషా అభినందనలు తెలిపారు. ఖమ్మం, మహబూబాబాద్ పార్లమెంట్ స్థానాల్లో సీపీఐ మద్దతుతో పోటీ చేసిన కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు ఊహించిందేనని, అయినప్పటికీ కేంద్రంలో ఇండియా కూటమికి అధికారం దక్కకపోవడం బాధాకరమని అన్నారు. దేశంలో ప్రమాద ఘంటికలు మ్రోగాయని, ప్రజాస్వామ్యానికి, ప్రభుత్వ రంగ సంస్థలకు మరింత పెనుముప్పు వాటిల్లే పరిస్థితులు ఏర్పడబోతున్నాయని అన్నారు. ఈ పరిస్థితులను ఎదుర్కొని దేశాన్ని కాపాడుకునేందుకు కమ్యూనిస్టు పార్టీ సిద్దంగా ఉంటుందని స్పష్టం చేశారు.

## రామసహాయం గెలుపుపై ఐఎన్‌టీయూసీ సంబురాలు



*రుద్రంపూర్, జూన్ 4 - ప్రభాతవార్త:*
ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి భారీ మెజార్టీతో గెలిచిన సందర్భంగా కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ నాయకులు రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ ఆధ్వర్యంలో సంబురాలు జరుపుకున్నారు. గత మే నెలలో జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో మిత్రపక్షాలు సీపీఐ, సీపీఎం,టీజేఎస్ బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి రికార్డు స్థాయిలో భారీ మెజార్టీతో ఉమ్మడి ఖమ్మం జిల్లా లోక్ సభ స్థానాన్ని కాంగ్రెస్ కైవసం చేసుకోవడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా రుద్రంపూర్ సీఈఆర్ క్లబ్ ఆవరణలో కొత్తగూడెం ఏరియా ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండీ రజాక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు బాణసంచా కాల్చి, స్వీట్లు తినిపించుకుంటూ సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో గౌస్, భీముడు, గోపు కుమార స్వామి, చిలక రాజయ్య, ఎండీ సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, నటరాజ్, బ్రాంచి కార్యదర్శులు విప్లవరెడ్డి, గోల్కొండ నవీన్, సకినాల సమ్మయ్య, కలవల శ్రీనివాస్, పోశం శ్రీనివాస్, రామారావు, చందులాల్, రమేష్, కొప్పుల కుమార్, భానుకమల్, లెనిన్‌బాబు, ప్రభాకర్, సమ్మిరెడ్డి, నరసింహారావు, బాబుద్దీన్, జీవీఎల్ శ్రీనివాస్, టీఆర్ఎస్ రాజు, పీఎస్ఆర్ రెడ్డి, పరశురాం, రాజయ్య, అస్గర్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

## పవన్‌కల్యాణ్ గెలుపు పట్ల అభిమానుల సంబురాలు



*కొత్తగూడెం అర్బన్, జూన్ 4 - ప్రభాతవార్త:*
ఆంధ్రప్రదేశ్‌లోని పిఠాపురంలో హీరో పవన్‌కల్యాణ్ ఘన విజయం సాధించడం పట్ల అభిమానులు సంబురాలు జరుపుకున్నారు. రాష్ట్ర చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ విల్సన్ బాబు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి బాణసంచా కాల్చారు. పవన్‌కల్యాణ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మతిన్, పవన్, వేణు, సందీప్, అజయ్, ప్రదీప్, వినయ్, నవీన్, ప్రవీణ్, నాగరాజు వేముల, పవన్ అభిమానులు పాల్గొన్నారు.

## సత్వర న్యాయ పరిష్కారం కోసం జాతీయ లోక్‌అదాలత్

**- రాజీ మార్గంలో కేసులను పరిష్కరించుకోండి - సద్వినియోగం చేసుకోండి**

**- జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి**



*కొత్తగూడెం లీగల్, జూన్ 4 - ప్రభాతవార్త:*
సత్వర న్యాయ పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి భానుమతి అన్నారు. ఈ అవకాశాన్ని కక్షిదారులు వినియోగించుకోవాలన్నారు. మీ మీద కానీ, మీకు తెలిసిన వారి మీద కానీ, మీ బందువుల మీద కానీ ఏమైనా కేసులు ఉంటేఉ వాటిని రాజీ చేసుకునేందుకు మంచి అవకాశమని అన్నారు. లోక్‌అదాలత్‌లో పరిష్కారమైన కేసులు అప్పీలుకు అవకాశం లేని అంతిమ తీర్పు అని అన్నారు. రాజీపడదగిన క్రిమినల్ కాంపౌండబల్ కేసులు, సివిల్ కేసులు, యాక్సిడెంట్ కేసులు, చిట్‌ఫండ్ కేసులు, భూతగాదాల కేసులకు సంబంధించి కేసులు, బ్యాంకు ప్రీ లిటిగేషన్, చెక్‌బౌన్స్, టెలిఫోన్ కేసులు, సైబర్ క్రైమ్ కేసులు పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశం ఉందని అన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వేసవి ఉషు శిక్షణ శిబిరాల సర్టిఫికెట్లు అందజేత



*కొత్తగూడెం స్పోర్ట్స్, జూన్ 4 - ప్రభాతవార్త:*
జిల్లా యువజన, క్రీడల కార్యాలయం ఆధ్వర్యంలో ఉచిత వేసవి శిక్షణా శిబిరాలను నెల రోజులుగా నిర్వహించి ముగింపు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల చేతుల మీదుగా సమ్మర్ క్యాంప్ సర్టిఫికెట్లను అందజేశారు. ఆదివారం పాల్వంచలోని మినీ స్టేడియంలో జరిగిన ఆర్చరీ ట్రైనింగ్ సెంటర్‌లో పిల్లలకు నైపుణ్యాన్ని చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం క్రీడాకారులకు సర్టిఫికెట్లు అందజేశారు. అదే విధంగా ఉషు క్రీడాకారులను ఉద్దేశించి సమ్మర్ క్యాంపు అనంతరం కూడా ఉషు విద్యను ప్రతీ ఒక్కరూ సాధన చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డీవైఎస్‌వో పరంధామరెడ్డి, క్రీడాకారులు, ఉషు కోచ్ వాసం రమేష్‌లు పాల్గొన్నారు.

## మహిళా నాయకుల సంబురాలు



*కొత్తగూడెం టౌన్, జూన్ 4 - ప్రభాతవార్త:*
ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీగా రఘురాంరెడ్డి అఖండ మెజార్టీ సాధించడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న హర్షం వ్యక్తం చేశారు. సంబురాలు జరుపుకున్నారు. మహిళా నాయకులు, కార్యకర్తలు స్వీట్లు పంచిపెట్టారు. కాంగ్రెస్‌పార్టీకి ఎదురులేదని మరోసారి రుజువైందని అన్నారు.

## చామల గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*
భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రత్యర్థులపై లక్షకుపైగా ఓట్ల మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా మండల ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు శ్రీపతి గణేష్ హర్షం వ్యక్తం చేస్తూ చామలకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థు సమస్యలను, యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలను పార్లమెంటులో ఉంచి వారి అభివృద్ధికి తోడ్పడాలని ఆయన ఆకాంక్షించారు.




**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

## సెల్ టవర్ నిర్మాణాన్ని అడ్డుకున్న స్థానికులు



*చుంచుపల్లి, జూన్ 4 - ప్రభాతవార్త:*
మండలంలోని ఎన్‌కేనగర్ పంచాయతీ సరిహద్దుల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణం చేపడుతున్న ఎయిర్‌టెల్ సెల్ టవర్‌ను స్థానికులు అడ్డుకున్నారు. గృహ నివాసాలకు అతి సమీపంలో నిర్మాణం చేపడితే సెల్ టవర్ నుంచి వచ్చే రేడియేషన్ ద్వారా దీర్ఘకాలిక సేమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందంటూ ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న పంచాయతీ కార్యదర్శి చుంచుపల్లి పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని టవర్ నిర్మాణ పనులు నిలిపివేయాలంటూ ఆదేశించారు. పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేపడుతున్న సదరు కంపెనీ వారిపై పంచాయతీ కార్యదర్శి ఆగ్రహం వ్యక్తం చేశారు. పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణం చేపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. రేడియేషన్ ద్వారా కలిగే దుష్ప్రభావాలను దృష్టిలో ఉంచుకొని నిబంధనలకు విరుద్దంగా ఎలాంటి అనుమతులు లేకుండా నివాసాల మధ్యన నిర్మాణం చేపడుతున్న టవర్ నిర్మాణ పనులను వెంటనే ఆపివేయాలంటూ స్థానికులు చుంచుపల్లి పోలీసులకు, కార్యదర్శికి ఫిర్యాదు చేశారు.

## త్రివేణికి పాలీసెట్‌లో స్టేట్ ర్యాంక్

*లక్ష్మీదేవిపల్లి, జూన్ 4 - ప్రభాతవార్త:*



నిన్న విడుదలైన తెలంగాణ పాలీసెట్ ఫలితాల్లో త్రివేణి విద్యార్థి ప్రతిభ కనపర్చారు. కొత్తగూడెం త్రివేణి పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న ఎం.సిద్దార్థ ఎంబైపీసీ విభాగంలో స్టేట్ 10వ ర్యాంకు, ఎంపీసీ విభాగంలో 12వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా విద్యాసంస్థల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, గొల్లపూడి జగదీష్, ఖమ్మం జోన్ సీఆర్‌వో కాట్రగడ్డ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్ వైవీ సురేషన, శ్రీనివాస్‌సింగ్‌లు అభినందించారు.

## సమష్టి ఉద్యమాలతోనే మహిళలకు రక్షణ



*కొత్తగూడెం టౌన్, జూన్ 4 - ప్రభాతవార్త:*
సమిష్టి ఉద్యమాలతోనే మహిళలకు, మహిళా చట్టాలు హక్కులకు పరిరక్షణ అని భారత జాతీయ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మున్నా లక్ష్మీకుమారి అన్నారు. సీపీఐ అనుబంధ ఎన్ఎఫ్‌డబ్ల్యూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా స్థానిక శేసగిరిభవన్‌లో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. జాతీయ స్థాయిలో మొట్టమొదటి పురుడుపోసుకున్న మహిళా సమాఖ్య నాటి నుంచి నేటివరకు అలుపెరుగని పోరాటం చేస్తోందని అన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ, చట్టాల అమలుకోసం అనేక ఉద్యమాలు చేపట్టిన చరిత్ర ఉందని అన్నారు. ఈ సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అసమానతలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలం అయిందని అన్నారు. రోజురోజుకు మహిళలపై దాడులు, దౌర్జన్యాలు జరుగుతూన్న వీటిని అరికట్టేందుకు ఉన్న చట్టాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మీ, రత్నకుమారి, నిర్మల, మేదిని లక్ష్మీ, దార్ల లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# కొత్వాల ఆధ్వర్యంలో కాంగ్రెస్ సంబురాలు

పాల్వంచ, జూన్ 4 - (ప్రభాతవార్త): ఇటీవల దేశ వ్యాప్తంగా పార్లమెంట్‌కు జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ఇండియా కూటమి మెజార్టీ సీట్లు కైవసం చేసుకోవడం, ఖమ్మం పార్లమెంట్ మిత్రపక్షాలు బలపర్చిన కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి 4 లక్షల పై చిలుకు మెజార్టీతో విజయం సాధించడం పట్ల పాల్వంచ కాంగ్రెస్‌పార్టీలో హర్షాతిరేకలు వ్యక్తమయ్యాయి. డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో విజయోత్సవ సంబురాలు జరుపుకున్నారు. అయ్యప్పనగర్‌లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో కొత్వాల కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. భారీ ఎత్తున బాణసంచా పేల్చారు. విజయోత్సవ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...



రఘురాంరెడ్డి విజయం చారిత్రాత్మక విజయం అని అన్నారు. ఆయన గెలుపుతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ కంచుకోట అని మరోసారి రుజువైందని అన్నారు. జిల్లాలో ఉన్న 10 అసెంబ్లీకు శాసనసభ్యులు, రెండు పార్లమెంట్ స్థానాలతో కాంగ్రెస్ పార్టీ పెట్టని కోటలా ఉందని, కాంగ్రెస్ హయాంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి



ముత్తయ్య, కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కాపా శ్రీను, పులి సత్యనారాయణ, వై.వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, చాంద్‌పాషా, పైడిపల్లి మహేష్, మాలోత్ కోటి, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, దారా చిరంజీవి, శాంతివర్ధన్, కందుకూరి రాము, శ్రీలతరెడ్డి, అరుణరెడ్డి, బండి అంబేద్కర్, శిరసాని రమణ, మస్నా శ్రీను, బాషా, షఫీ, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.




పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చండ్రుగొండ

## నాగప్రసాద్ మృతికి ఎమ్మెల్యే సంతాపం





పాల్వంచ క్రైం, జూన్ 4 - (ప్రభాతవార్త): సీపీఐ యువ నాయకుడు తాటికొండ నాగప్రసాద్ (34) సోమవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. పాల్వంచ పట్టణ పరిధిలోని వెంగళరావు కాలనీకి చెందిన నాగప్రసాద్ మృతివార్త తెలుసుకున్న ఎమ్మెల్యే కూనంనేని ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి తెలిపారు. కూనంనేనితో పాటుగా సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పట్టణ కార్యదర్శి అడుసుమల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, ఉప్పుశెట్టి రాహుల్, డి.సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, కోటి నాగేశ్వరరావు, లాల్‌పాషా, జకరయ్య, కుర్రు రమేష్, కాసర్ల రామారావు, గుండాల సృజన్‌లు పాల్గొన్నారు.

## బీజేపీ విజయోత్సవ సంబురాలు

### - పాల్గొన్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్





కొత్తగూడెం, జూన్ 4 - (ప్రభాతవార్త): లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ మూడోసారి విజయం సాధించిన సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీజేపీ జిల్లా కార్యాలయంలో జిల్లా



అధ్యక్షుడు కేవీ రంగాకిరణ్ ఆధ్వర్యంలో సంబురాలు అంబరాన్నంటాయి. కార్యాలయంలో కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు తినిపించారు. అనంతరం బాణసంచాలు కాల్చారు. రంగులు చల్లుకున్నారు. ఈ సందర్భంగా రంగాకిరణ్ మాట్లాడుతూ... దేశ ప్రజలు నరేంద్రమోడీకి మద్దతుగా నిలిచారని, మూడోసారి ప్రధానమంత్రి మోడీని చూడాలని ప్రజలు కోరుకున్నారని, ఆ విధంగానే దేశ ప్రజలు తీర్పు ఇచ్చారన్నారు. ప్రజలు నీతి నిజాయితీ గల బీజేపీ పార్టీకి ప్రజల ఆశీసునసలు ఎల్లప్పుడు అండగా ఉంటారని అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలు బీజేపీ పార్టీకి 27 వేలు ఓట్లు చిల్లర ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేంద్రబాబు, పొనిశెట్టి వెంకటేశ్వర్లు, బైరి నిర్మల, ఆకుల నాగేశ్వరరావు, వంశీ, శ్రీధర్, సతీష్, రాయుడు నాగేశ్వరరావు, ప్రశాంత్, విజయ, అన్నపూర్ణ, యశ్వంత్, యాదగిరి, వేణు పాల్గొన్నారు.

## రాష్ట్ర గ్రీన్ ఛాంపియన్‌షిప్ అవార్డుకు నారాయణపేట హైస్కూల్

కొత్తగూడెం ఎడ్యుకేషన్, జూన్ 4 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర కాలుష్యనియంత్రణ మండలి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రీన్ ఛాంపియన్ పోటీల్లో జిల్లాలోని అశ్వారావుపేట మండలం





నారాయణపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రీన్ ఛాంపియన్ అవార్డుకు ఎంపికైందని డీఈవో వెంకటేశ్వర చారి తెలిపారు. ఈ నెల 5వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకోనున్నారు. గత నెల 18వ తేదీ నుంచి ఆన్‌లైన్ ద్వారా, నేరుగా ఈ అవార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని ప్రకటన చేశారు. జిల్లా నుంచి నారాయణపేట పాఠశాలను రాష్ట్రస్థాయిలో అవార్డు లభించడం సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం పద్మావతిని అభినందించారు.

## మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాంరెడ్డిలను కలిసిన ఎడవల్లి



కొత్తగూడెం, జూన్ 4 - (ప్రభాతవార్త): రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీగా అఖండ మెజార్టీతో గెలుపొందిన రామసహాయం రఘురాంరెడ్డిలను జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఖమ్మంలో జరిగిన ఎన్నికల కౌంటింగ్‌లో భాగంగా వారు పాల్గొని ఫలితాల అనంతరం ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చావా వీరయ్య చౌదరి, బీఎన్ చారీ, కట్టా సోమయ్య, నాగిరెడినడ, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ నాయకుల సంబురాలు



పాల్వంచ, జూన్ 4 - (ప్రభాతవార్త): లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పార్టీ ఘన విజయం సాధించినందుకు పాల్వంచలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. దమ్మపేట సెంటర్ నుంచి అంబేద్కర్ సెంటర్, మార్కెట్, బస్టాండ్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. బాణసంచా కాల్చి వేడుకలు జరుపుకున్నారు. బీజేపీ పార్టీ నరేంద్రమోడీకి మద్దతు తెలిపిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. విశ్వగురువుగా భారత్‌ను నిలిపిన మోడీ నాయకత్వాన్ని ప్రజలు కోరుకున్నారన్నారు. మూడోసారి కూడా మోడీ అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాగేశ్వరరావు, బైరి నిర్మల, శ్రీధర్, నాగేశ్వరరావు, వంశీ, ప్రశాంత్, లక్ష్మణ్, కిట్టు, కమురుద్దీన్, ఖయ్యూం తదితరులు పాల్గొన్నారు.

## యశోదమ్మకు నివాళులు అర్పించిన ఎమ్మెల్యే వేముల

నార్కట్‌పల్లి, జూన్ 4 (ప్రభాతవార్త): మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరుడు అశోక్ రెడ్డి మాతృమూర్తి నీరుడు యశోదమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం.ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, తదితర నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటిని సన్మానించిన కొత్వాల



పాల్వంచ టౌన్, జూన్ 4 - (ప్రభాతవార్త): పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం నుంచి రామసహాయం రఘురామిరెడ్డి 4.61 లక్షల మెజార్టీ సాధించడంలో కీలకపాత్ర పోషించిన రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకుడు, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అభినందించారు. ఖమ్మంలోని పొంగులేటి స్వగృహంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న, వై.వెంకటేశ్వర్లు, పాబోలు నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్‌నాయక్, దారా చిరంజీవి, శాంతివర్ధన్, బండి అంబేద్కర్, మాలోత్ కోటి నాయక్, పులి సత్యనారాయణ, పైడిపల్లి మహేష్, బాబు నాయక్, కొండలరావులు పాల్గొన్నారు.

## రఘురాంరెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



కొత్తగూడెం, జూన్ 4 - (ప్రభాతవార్త): ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ఘన విజయం సాధించడం పట్ల జిల్లా కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకొని తమ అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోనేరు సత్యనారాయణ, డాక్టర్ శంకర్ నాయక్, తోట దేవీప్రసన్న, ఆంతోటి పాల్, రావి రాంబాబు, గుగులోత్ కృష్ణ, కిరణ్‌లు పాల్గొన్నారు.

# సత్తుపల్లి సెగ్మెంట్ నుండి రఘురామ్‌రెడ్డికి భారీ ఆధిక్యత

### ఫలించిన ఎమ్మెల్యే డా. రాఘమయి, డా. దయానంద్‌ల కృషి

### నియోజకవర్గంలో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

**సత్తుపల్లి, జూన్ 04, ప్రభాతవార్త:**

గత నెల 13న జరిగిన ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల్లో మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపులో సత్తుపల్లి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆర్. రఘురామిరెడ్డికి భారీ ఓట్లతో అధిక్యత లభించింది. నియోజకవర్గంలో 1 లక్షా 95 వేల 979 ఓట్లు పోలవగా, కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘురామిరెడ్డికి పోస్టల్ బ్యాలెట్‌లతో కలిపి 27, 516 ఓట్లు రాగా, బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుకు పోస్టల్ బ్యాలెట్‌లతో కలిపి 52,272 ఓట్లురాగా, బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావుకు పోస్టల్ బ్యాలెట్‌లతో కలిపి 16186 ఓట్లు పోలయ్యాయి. నియోజవవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎం. రఘు రామిరెడ్డికి 75244 ఓట్లతో భారీ మెజార్టీ చేకూరింది. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌కు 20 వేలకుపైగా మెజార్టీ ఓట్లు పోలవగా, ఎంపి ఎన్నికల్లో ఈ మెజార్టీని మించి డబుల్‌గా రావడం విశేషం.ఎన్నికల షెడ్యూల్డ్ విడుదలైన దగ్గరి నుండి సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే డా. రాఘమయి,రాష్ట్ర కాంగ్రెస్ నేత డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్‌లు విస్తృతంగా ప్రచారం నిర్వహించగా, వారి కృషి ఫలితంగా ఈ రోజు ఖమ్మ్మ సమీపంలోని ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఎంపీ ఓట్ల లెక్కింపులో ఈ నియోజకవర్గం నుండి ప్రత్యర్థి పార్టీల కన్నా, 75244 ఓట్లు అత్యధికంగా సాధించి ఎమ్మెల్యే డా. రాఘమయి, డా. దయానంద్‌లు వారి పేరు నిలబెట్టుకున్నారు.



ఎంపి ఆర్ రఘురామిరెడ్డి గెలుపు కోసం ఓట్లు వేసి నియోజకవర్గంలో భారీ మెజార్టీ తెప్పించిన ఓటర్లందరికీ ఎమ్మెల్యే డా. రాఘమయి, డా. దయానంద్‌లు కృతజ్ఞతలు తెలిపారు. భారీ మెజార్టీతో విజయం సాధించిన ఆర్. రఘురామరెడ్డిని ఖమ్మం ఎన్నికల లెక్కింపు కేంద్రం వద్ద ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట సుజలారాణి, రాష్ట్ర విద్యా, మౌలిక వసతులు చైర్మన్ మువ్వా విజయ్‌బాబులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

**ప్రతి రౌండ్‌లో ఆర్.ఆర్.ఆర్ కి మెజార్టీ : –**

ఖమ్మం సమీప పొన్నేకల్లు ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన పార్లమెంట్ ఓట్ల లెక్కింపులో సత్తుపల్లి నియోజకవర్గానికి సంబంధించిన 117 టేబుల్స్, 21 రౌండ్స్‌ను అధికారులు ఏర్పాటు చేశారు. ఉదయం 8. గంటలకు ప్రారంభమైన ఓట్ల లెక్కింపు సాయంత్రానికి పూర్తయింది. ప్రతి రౌండ్ లెక్కింపులో సమీప బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావుపై కాంగ్రెస్ అభ్యర్థి ఆర్. రఘురామరెడ్డి ఆధిక్యత సాధిస్తూ వచ్చారు. ఓట్ల లెక్కింపులో వెనుకంజలో ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థి నామా నాగేశ్వరరావు నాల్గవ రౌండ్ పూర్తయ్యేసరికి కౌంటింగ్ హాల్ నుండి మధ్యలోనే వెళ్లి పోయారు.

ప్రతి రౌండ్ ఓట్ల లెక్కింపులో రఘురామిరెడ్డికి వచ్చిన మెజార్టీ ఓట్లు ఈ విధంగా ఉన్నాయి.



మొదటి రౌండ్‌లో 1925 ఓట్లు మెజార్టీ రాగా, రెండవ రౌండ్‌లో 3668 ఓట్లు, 3వ రౌండ్‌లో 3225 ఓట్లు, నాల్గవ రౌండ్‌లో 2928 ఓట్లు, 5వ రౌండ్‌లో 3023 ఓట్ల, 6వ రౌండ్‌లో 2928 ఓట్లు, 7వ రౌండ్‌లో 3354 ఓట్లు రాగా, 8వ రౌండ్‌లో 3247 ఓట్లు, 9వ రౌండ్‌లో 3365ఓట్లు, 10వ రౌండ్‌లో 2400 ఓట్లు, 11వ రౌండ్‌లో 4452 ఓట్లు, 12వ రౌండ్‌లో 2403 ఓట్లు, 13వ రౌండ్‌లో 3357 ఓట్లు, 14వ రౌండ్‌లో 3283 ఓట్లు, 15వ రౌండ్‌లో 4406 ఓట్లు, 16వ రౌండ్‌లో 3875 ఓట్లు, 17వ రౌండ్‌లో 3945 ఓట్లు, 18వ రౌండ్‌లో 3758 ఓట్లు, 19వ రౌండ్‌లో 2471 ఓట్లు, 20వ రౌండ్‌లో 4273 ఓట్లు, 21వ రౌండ్‌లో 3384 ఓట్ల చొప్పున మెజార్టీ ఓట్లు వచ్చాయి. ఆర్ రఘురామరెడ్డికి పోస్టల్ బ్యాలెట్‌లు 7326 ఓట్లు రాగా, బీఆర్ఎస్ నామా నాగేశ్వరరావుకు 1490 ఓట్లు, బీజేపీ తాండ్ర వినోద్‌రావుకు 1560 ఓట్లు వచ్చాయి.



## నీట్ పరీక్షా ఫలితాల్లో హార్వెస్ట్‌కు అద్భుత ఫలితాలు

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 4, ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తంగా వివిధ వైద్య కళాశాలలో వైద్య విద్యను అభ్యసించుటకు ఎన్‌టిఏ వారు ప్రతిష్టాత్మకంగా నిర్వహించే ప్రవేశ పరీక్ష నీట్‌లో తమ విద్యార్థినీ, విద్యార్డులు ఉత్తమ ప్రతిభ కనబరిచి మంచి ఫలితాలు సాధించినట్లు హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలు యాజమాన్యం మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను వైద్య విద్యను అభ్యసించుటకు దేశ వ్యాప్తంగా వివిధ మెడికల్ కళాశాలలో ప్రవేశాల కొరకు నీట్ పరీక్ష మే నెల 5న నిర్వహించి నేడు ఫలితాలు ప్రకటించడం జరిగిందన్నారు. నీట్ పరీక్షకు తమ కళాశాల నుండి 30 మంది విద్యార్థినీ, విద్యార్డులు హాజరవ్వగా ప్రకటించిన ఫలితాల్లో తమ విద్యార్థినీ, విద్యార్డులు ఉత్తమ ర్యాంకులు సాధించారన్నారు. తమ విద్యార్థి ఏ.జిఘ్నేష్ కృష్ణప్రసాద్ బైపిసి గ్రూప్ చదువుతూ మొదటి ప్రయత్నంలోనే నీట్‌లో 667మార్కులు సాధించి 16514/7029 ర్యాంక్ సాధించడం జరిగిందన్నారు. అంతే కాకుండా జెఈఈ అడ్వాన్స్‌డ్‌లో 188 మార్కులు సాధించారన్నారు. అదే విధంగా కె. ప్రియతమ్ 633 మార్కులు సాధించి 45276/20959 ర్యాంకు, పి.పునీత్ 609 మార్కులతో 71044/450 ర్యాంకు, ఎమ్.నవదీప్ 600 మార్కులతో 80794/38168 ర్యాంకు, ఎస్.గోకుల్ కిషోర్‌రెడ్డి 596 మార్కులతో 84908/2996 ర్యాంకు, జి.హేమసాయి571మార్కులతో 114403/54416 ర్యాంకు, కె.శారోన్ పెర్సిస్ 551 మార్కులతో 140077/66636 ర్యాంకు, ఎమ్.కుశల్ తేజ 516 మార్కులతో 185955/2341 ర్యాంకు, ఈ.నాగమౌని 429 మార్కులతో 323847/6899 ర్యాంకు, ఐ.అన్విత 429 మార్కులతో 323882/151047 ర్యాంకు సాధించారన్నారు. మంగళవారం హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యా సంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్,ప్రిన్సిపాల్ ఆర్.పార్వతిరెడ్డి, విద్యార్థినీ, విద్యార్డులను అభినందించి భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని అభిలషించారు.

## నీట్‌లో రెజొనెన్స్ విద్యార్థుల ప్రతిభ

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 4, ప్రభాతవార్త:**




దేశ వ్యాప్తంగా నిర్వహించిన నీట్ 2024 ఫలితాల్లో రెజొనెన్స్ కళాశాల విద్యార్డులు జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చి తమ అధిక్యాన్ని చాటుకున్నారు. రెజొనెన్స్ విద్యార్డులు జాతీయ స్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించారు. నీట్-2024లో జి.చంద్రికాలక్ష్మి 559, వి.జోషిక 521, జి.మమత 518, ఎ.సాయి దర్శన 483,తనుష్ 468, తను 463, ఆర్.జాహ్నవి 452 వంటి మార్కులు సాధించారు. ఈ సందర్భంగా డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు మాట్లాడుతూ ఇంతటి ఘన విజయం సాధించడానికి పటిష్టమైన ప్రణాళిక అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, బోధనానుభవం కలిగిన మేనేజ్‌మెంట్ ఈ విజయానికి కారణమని తెలియజేస్తూ ఇంటర్‌తో పాటే నీట్ ఎంసెట్ వంటి అన్ని జాతీయ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలకు తగు శిక్షణనివ్వడం వలన ఇంతటి అద్భుత ఫలితాలు సాధించామని తెలిపారు. సాధారణ విద్యార్డులతో సైతం, అత్యుత్తమ ఫలితాలు సాధించామన్నారు. స్కూల్ స్థాయిలో ఫౌండేషన్ కల్గిన విద్యార్డులతో పాటే ఇతర విద్యార్డులకు కూడా మంచి ర్యాంకులు సాధించామని ఈ విజయానికి కారణమైన విద్యార్డులను,అధ్యాపకులను తల్లిదండ్రులను అభినందించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్స్ ఆర్.వి.నాగేంద్రకుమార్, కె.శ్రీధర్‌రావు, ప్రిన్సిపల్స్ సతీష్, భాస్కర్‌రెడ్డి, శాంతి, అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నీట్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్థులు విజయకేతనం

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 4, ప్రభాతవార్త:**

దేశ వ్యాప్తగా నిర్వహించిన నీట్ ఫలితాల్లో కృష్ణవేణి కళాశాల విద్యార్డులు విజయకేతనం











ఎగరవేశారు. జాతీయ కోర్సు అయిన నీట్ ఫలితాల్లో మా కళాశాల విద్యార్డులు 720 మార్కులగాను ఎన్.భరత్‌తేజ 700, సిహెచ్. భరత్ వంశి 560, సిహెచ్.లక్ష్మి 540, కె.స్వా తి 527, జె.దీపికా 492, ఏ.ఇందు 464, టి. కో మలి 430, జి.సాయి షైనికా 406 మార్కు లు సాధించారు. ఈ కార్యక్రమంలో జాతీ య స్థా యి నీట్ పోటీ పరీక్షలో అత్యధిక మార్కు లు సాధించిన విద్యార్డులను కళాశాల డైరెక్టర్లు గొల్ల పూడి జగదీష్,మాచవరపు కో టేశ్వరరావు, యార్లగడ్డ వెంకటేశ్వరరావు, కళాశాల ప్రిన్సిపాల్ గుర్రం రాం చంద్రయ్య, అక డమిక్ ఇంచార్జి ఏలూరి వం శీ కృష్ణ, ఏవో నిరం జన్, అధ్యాపకులు విద్యార్డులను అభినందించారు.

## టీడీపీ కుటమి విజయోత్సవ ర్యాలీ

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:**

దేశవ్యాప్తంగా మంగళవారం వెలువడిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టీడీపీ కుటమి భారీ విజయాన్ని సాధించడంతో టీడీపీ జిల్లా నాయకులు ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. మండల వ్యాప్తంగా ప్రతి గ్రామంలో టీడీపీ, జేనసేన, బీజేపీ మద్దతుదారులు, అభిమానులు ర్యాలీలు నిర్వహించారు. ఈ సందర్భంగా సారపాక ప్రధాన సెంటర్ నందు బాణాసంచా కాల్చి, టీడీపీ, జనసేన శ్రేణులు మిఠాయిలు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి పట్టిన శని వెలువడిన ఫలితాలతో వదిలిపోయిందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్ది, అన్ని వర్గాల ప్రజలకు సుపరిపాలన అందిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విత్తన దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు

**కంపెనీల మూల పత్రాలు చూపించాలి**

**వివరాల పట్టిక లేకుంటే చర్యలు**

**జిల్లా అధికారి విజయ నిర్మల హెచ్చరిక**

**కృషి అగ్రో సేవ రైతు ఏజెన్సీకి నోటీసులు**





**ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:**
జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ముండ్లపాటి విజయనిర్మల మంగళవారం విత్తన దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాల్లో స్టాకు నిల్వ రిజిస్టర్లు విక్రయాలు ధరల పట్టిక వాటి తీరు తెన్నులను క్షుణ్ణంగా పరిశీలించారు. విత్తన దుకాణదారులు విత్తనాలు దిగుమతి సందర్భంలో కంపెనీ వివరాలు తేదిల వారీగా దుకాణాల్లో పొందుపర్చాలని కోరారు. తనిఖీల సందర్భంలో ఏరోజుకారోజు అమ్మకాల వివరాలు అధికారుల విధిగా సందర్శించినప్పుడు దుకాణదారులు జాబితాలో నింపాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రైతు అగ్రో సేవ ఏజెన్సీ దుకాణాన్ని ఆకస్మికంగా పరిశీలించినప్పుడు వాటికి సంబంధించిన సరైన వివరాలు లేకపోవడంతో అట్టి దుకాణానికి నోటిసులు జారీ చేశారు. ప్రతి దుకాణ యజమాని మూలపత్రాలు ఖచ్చితంగా చూపించాలని లేని యెడల చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈసందర్భంగా దుకాణాల్లో చేయదగిన చేయకూడని వాటి విధి విధానాలు వివరాలను రైతు ఏజెన్సీ అమ్మకాలకు సంబంధించిన పంట వారి వివరాలు సైతం సేకరించారు. ఈ తనిఖీల్లో మండల వ్యవసాయ అధికారి బలుసు కిషోర్‌బాబు, విత్తన సాంకేతిక వ్యవసాయ శాఖ అధికారి ఛాయారాజ్ పాల్గొన్నారు.




ఖమ్మం, కార్పొరేషన్, రఘునాధపాలెం, కల్చరల్, ఖమ్మం రూరల్



## వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం

**కార్పొరేషన్, జూన్ 4, ప్రభాతవార్త:**
స్వర్గీయ పల్లా సాల్మన్‌రాజు జయంతి సందర్భంగా వారి సతీమణి 22వ డివిజన్ కార్పొరేటర్ పల్లా రోజ్‌లీన, కుమారుడు పల్లా జాన్‌అబ్రహం ఆధ్వర్యంలో శ్రీరామ్‌నగర్ నందు ఉన్నటువంటి దుర్గాభవాని వృద్ధాశ్రమం మిషన్ హాస్పిటల్ నందు ఉన్నటువంటి వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, పల్లా మహేష్, సాల్మన్, జావిద్ పాల్గొనడం జరిగింది.



## నీట్‌లో డాక్టర్ ఆకాడమీ విజయకేతనం

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 4, ప్రభాతవార్త:**
నిన్న వెలువడిన 2024 నీట్ ఫలితాల్లో ఎవ్వరిఊహకు అందనంతగా డాక్టర్ ఆకాడమీ విద్యార్థులు ఫలితాలు సాధించారు. 644 మార్కులతో హరిక 631 మార్కులతో పావని శివాని, భగీరథ 594, ఓజస్విని 590, యజ్ఞ 587, పూజిత 585, రేఖ 578, విష్ణు 577, సాయిలక్ష్మి 568, ప్రత్యూష 568, జవ్వాద్ 566, ఝూన్సీ 557,సాహితి 561, రిషితా రాథోడ్ 561, భూక్య శ్రీవిద్య 560,ఝూన్సీ 557,వశిష్ట మహర్షి 556, వాసిమ్ 556, సౌమ్యశ్రీ 555, శ్రీజ 553, శివాని 544, పవన్‌రాజ్ 540, చరితశ్రీ 540, ప్రణితశ్రీ 540, సిరిచరిత540, శ్రీయ 539, గాయత్రి 538, మహేశ్వరి 538, అమూల్య 536, అఖిల 536, మాలిన్ 536, అంకిత 529, సన్నిహిత 529, ప్రకమ్య 529, అనిష్క 525, జ్ఞాన ప్రసన్న 522, యోగేష్ 518, సందీప్ 513,ధన్య 513, విష్ణువర్ధన్ 511, ఖాసిమ్ 511,రఫత్ 511, చిచేంద్ర 510, మౌనిక 510, పరిమళ 506, శ్రీ వర్ష 502,లక్ష్మిప్రియ 502, నితీష 501, యోగిత 500, ప్రణీష 500 మార్కులతో సాధించి 500 మార్కులపైన 50మంది విద్యార్ధులున్న ఏకైక సంస్థ డాక్టర్ మెడికల్ ఆకాడమీ మాత్రమేనన్నారు. 450 మార్కులపైన 112 మంది, 40మార్కులపైన 216 మంది విద్యార్థులు విజయం సాధించగా గత ఏడాది కటాఫ్ మార్కు ఆధారంగా చూస్తే దాదాపు 165 మంది విద్యార్థులకు ఎంబిబిఎస్‌లో గవర్నమెంట్ కోటాలో సీటు సాధించే అవకాశం ఉందని అకాడమీ డైరెక్టర్స్ రాయల సతీష్‌బాబు,భరణికుమార్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఇంతటి ఫలితాలు సాధించడం రాష్ట్రానికే గర్వకారణమని అందరూ కొనియాడారు.

# శభాష్ సునీల్‌దత్



**క్రైం,ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:**
జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ప్రజల నుంచి ప్రశంసలు అందుకుంటున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి నామినేషన్ల ప్రక్రియ ముగిసే వరకు కమిషనర్ తీసుకున్న సాహసోపేత నిర్ణయాలను ప్రజలు స్వాగతించారు. ఎన్నికల ప్రచార సందర్భంలో పోలింగ్ ఘట్టం సమయంలో బ్యాలెట్ బాక్సులను గట్టి భద్రత మధ్య తరలించడంలోనూ కీలకంగా వ్యవహరించారు. జూన్ 13వ తేదిన పోలింగ్ అనంతరం అర్ధరాత్రి వరకు బ్యాలెట్ బాక్సులు భద్రపర్చడంలో అర్ధరాత్రి వరకు కూడా ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమర్ధవంతంగా పనిచేశారు. కానిస్టేబుల్ నుండి మొదలుకొని జిల్లా స్థాయి పోలీస్ అధికారుల వరకు సమన్వయం చేస్తూ నిఘా నిరంతరం పర్యవేక్షించారు. ప్రతినిత్యం తన పర్యవేక్షణలో అధికారుల సిబ్బంది అప్రమత్తం చేస్తూ మంగళవారం జరిగిన ఓట్ల లెక్కింపు ప్రక్రియ కూడా ముందు జాగ్రత్తలు తీసుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎప్పటికప్పుడు సరిహద్దు గ్రామాల్లో సైతం డేగకన్ను పెట్టి శాంతి భద్రతల విషయంలో ఎక్కడ ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకున్నారు. విధి నిర్వహణలో అలుపెరగకుండా పనిచేసిన తీరుకు అద్దం పడుతుంది. ఎప్పుడు చిరునవ్వుతో ప్రతి ఒక్కరిని అప్యాయంగా పలకరిస్తూ చిన్న పెద్ద తేడా లేకుండా ప్రజల్లో తిరుగుతూ మమేకమైన కమీషనర్‌కు ప్రజలు జేజేలు పలుకుతున్నారు. రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో సునీల్‌దత్ పనితీరుకు నిదర్శనంగా సమస్యాత్మక గ్రామాల్లో సైతం ముందస్తుగా చర్యలు తీసుకోవడం వల్ల శాంతి భద్రతలు నెలకొన్నాయి. మద్యం బెల్టు షాపులు, బార్‌అండ్ రెస్టారెంట్లు, సంఘ విగ్రహ శక్తుల పట్ల కూడా జాగ్రత్తలు తీసుకున్నారు. కంటిమీద కునుకులేకుండా మూడంచెల పోలీసు భద్రత వ్యవస్థను ఏర్పాటు చేయడంలో కీలకంగా వ్యవహరించారు. చివర ఘట్టాన్ని ప్రశాంతంగా ముగించడంలో మంచి సత్ఫలితాలను సాధించారు అనడంలో సందేహం లేదు. ఇలాంటి పోలీస్ కమీషనర్ ముక్కు సూటిగా వ్యవహరిస్తూ ఎవరి మాట వినని తన సర్వీసులో కొంత కాలం ఖమ్మంలో సేవలందిస్తే ప్రజాభిమానాన్ని ప్రజల మన్ననలు పొందుతారనడంలో ఎలాంటి సందేహం లేదు.

## నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన న్యూవిజన్

**ఖమ్మం విద్యావిభాగం, జూన్ 4, ప్రభాతవార్త:**



వైద్యవిద్యలో ప్రవేశార్ధం జాతీయ స్థాయిలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన నీట్ -2024 ఫలితాలలో నగరంలోని న్యూవిజన్ జూనియర్ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభను చాటి జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకులు సాధించినట్లు కళాశాల చైర్మన్ సిహెచ్‌జికె ప్రసాద్ తెలిపారు. నేడు విడుదలైన నీట్ -2024 ఫలితాల్లో ఎమ్.నిహారిక 780,బి.హర్షిత్ 1086, బి.గణేష్ 2315, వి.జాగృతిపవర్ 2339, బి.పూజిత 4187, ఎల్.కార్తీక్ 5408, డి.సందీప్ 6427, బి.చైతన్యసాయి 6888, ఎమ్. ప్రణతి 8679, జి.స్నేహ 9530, టి.మనోతేజ 14138, ఎల్.రుత్విక శివాని 13934, వి.రాహుల్ 16186, డి.చిన్మయి 16406 ర్యాంకు వంటి మరెన్నో జాతీయ ఉత్తమ ర్యాలకును కైవసం చేసుకొని జిల్లా టాపర్‌గా న్యూవిజన్ నిల్చిందని తెలిపారు. కళాశాలను స్థాపించిన మొదటి సంవత్సరం నుండి ఐఐటి అడ్వాన్స్‌డ్, జెఈఈ మెయిన్, నీట్ వంటి జాతీయ స్థాయి ప్రతిష్టాత్మకంగా పోటీ పరీక్షల్లో పరిమిత సంఖ్య గల విద్యార్థులతో జాతీయ స్థాయి ర్యాంకులు, ఉత్తమ మార్కులు సాధిస్తూ జిల్లా స్థాయిలోనేగాక, రాష్ట్ర స్థాయిలోనూ బెస్ట్ జూనియర్ కళాశాలగా న్యూవిజన్ నిల్చిందని తెలిపారు. ఖమ్మం పరిసర ప్రాంత విద్యార్థులతో ఐఐటి, ఎస్ఐటి, నీట్ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షల్లో తమ కళాశాల విద్యార్థులు జిల్లాలో ఇంతకు ముందు ఏ కళాశాల సాధించని ఫలితాలను సాధిస్తూ జిల్లా అగ్రగామిగా నిల్చిందని తెలిపారు. విజయం సాధించిన విద్యార్థులను అందుకు సహకరించిన తల్లిదండ్రులను,అధ్యాపకులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల చైర్మన్ సి.హెచ్.జి.కె.ప్రసాద్, డైరెక్టర్ సి.హెచ్.గోపిచంద్, అకడమిక్ డైరెక్టర్ సి.హెచ్.కార్తిక్,ప్రిన్సిపల్ బ్రహ్మాచారి,శ్రీనివాసరావు అధ్యాపక బృందం పాల్గొన్నారు.



## ఇంటింటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపిన వడ్డెబోయిన

**కార్పొరేషన్, జూన్ 4, ప్రభాతవార్త:**
ఖమ్మంపార్లమెంట్ అభ్యర్థి రామ సహాయం రఘురాంరెడ్డిని
ఖమ్మంప్రజలు అధిక మెజార్టితో గెలిపించడంతో కాంగ్రెస్‌నాయకులు, 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు హర్షం వ్యక్తం చేశారు.
ఈ సందర్భంగా డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ కార్యకర్తలతో కలిసి ప్రజలను పలకరించారు.




# బలరాంనాయక్ గెలుపుపట్ల హర్షం

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :*

మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ భారీ మెజార్టీతో విజయం సాధించడంపట్ల పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు హర్షం వ్యకనతం చేశారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడారు. పినపాక నియోజకవర్గంలో బలరాంనాయక్‌కు 50వేల ఓట్ల భారీమెజార్టీ రావడం సంతోషంగా ఉందన్నారు. అత్యధికంగా



ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ఇందుకోసం అహర్నిశలు శ్రమించిన కాంగ్రెస్‌పార్టీ నాయకులకు, ప్రజాప్రతి నిధులకు, మిత్రపక్షాల నాయకులకు, కార్యకర్తలకు, సహకరించిన అభిమానులకు ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా భారీ మెజార్టీతో విజయం సాధించిన పోరిక బలరాం నాయక్‌ను కలిసి అభినందనలు తెలిపారు. భద్రాచలం, ఇల్లందు ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, కాంగ్రెస్‌పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :*



సార్వత్రిక ఎన్నికల్లో మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ విజయం సాధించడంతో హర్షం వ్యక్తం చేస్తూ మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఆనందోత్సవంతో కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు మండల కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు పీరినాకి నవీన్, శివసైదులు, గాండ్ల సురేష్, ఆవుల సర్వేశ్వరరావు, వి.కృష్ణంరాజు, వి.ప్రభాకర్‌రావు, దొబ్బల వెంకటప్పయ్యతోపాటు పెద్దఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బాడీబిల్డర్ నాగరాజుకు అభినందనలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :*



జిల్లా స్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో ప్రథమ బహుమతి సాధించిన బాడీబిల్డర్ నాగరాజును పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అభినందించారు. ఇటీవల ఖమ్మం జిల్లాలో జరిగిన బాడీబిల్డింగ్ పోటీలలో 65కేజీల విభాగంలో పినపాక మండల దుగినేపల్లి గ్రామానికి చెందిన పొడిశెట్టి నాగరాజు ప్రథమ బహుమతిని సాధించారు. ఈ సందర్భంగా సోమవారం రాత్రి మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే ఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా నాగరాజును శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కటుకూరి శ్రీనివాసరావు, గాండ్ల సురేష్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంధ్రాలో టీడీపీ కూటమి విజయంపట్ల హర్షం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :*

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి అధికారంలోకి రావడంపట్ల హర్షం వ్యక్తం చేస్తూ మణుగూరు మండల తెలుగుదేశంపార్టీ నాయకులు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వాసిరెడ్డి చలపతిరావు, బచ్చల భారతి, మల్లీడి లోకేష్, యార్లగడ్డ రాజా, కొల్లు శ్రీను, యూవీ.రాంబాబు, పూర్ణ, హరి, సుమేష్, చావా రామారావు, మద్దెల భద్రయ్య, కమురున్నీసాబేగం, చావా శ్రీదేవి, మల్లయ్య పాల్గొన్నారు.



## బీజేపీ శ్రేణుల సంబరాలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :*



మూడవసారి ఎన్డీఏ ప్రభుత్వం రాబోతున్న నేపథ్యంలో మణుగూరు పట్టణంలో మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీ రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలు సాధించడంపట్ల ఆపార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జంపన సీతారామరాజు హర్షం వ్యక్తం చేశారు. మండల బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కిరాణా దుకాణాల్లో పోలీసుల తనిఖీలు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 4 :*



మణుగూరు పట్టణంలోని కిరాణా దుకాణాలలో మంగళవారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. నిషేదిత గుట్కా ప్యాకెట్ల విక్రయాలపై ఈ తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై మేడా ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ చైర్మన్ రవిశేఖర్ వర్మ

*పినపాక, జూన్ 04, ప్రభాతవార్త*

పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో రైతులకు కావల్సిన వరి విత్తనాలు అందుబాటులో ఉన్నాయని సంఘం అధ్యక్షులు రవి శేఖర్ వర్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మంగళవారం మాట్లాడుతూ సహకార సంఘం పరిధిలో రైతులకు ప్రస్తుత సీజన్‌లో పంటకు కావల్సిన పలు రకాల వరి విత్తనాలు బిపిటి (5204) అందుబాటులో ఉన్నాయని కావల్సిన వారు కొనుగోలు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో బస్తా ఎంటియు (1061) రకానికి 2 5 కేజీల బస్తా 1033 రూపాయలు, అదేవిధంగా 30 కేజీల బస్తా 1185 రూపాయల చొప్పున అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విత్తనాలు కావల్సిన రైతులు తీసుకోగలరని కోరారు. వివరాలకు సంఘం కార్యాలయం నెంబర్ 9948212483లో సంప్రదించాలని కోరారు.

## పినపాక నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు

*అశ్వాపురం,జూన్04,ప్రభాతవార్త.*

పార్లమెంటు ఎన్నికలలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు పినపాక నియోజకవర్గంలో అత్యధిక ఓట్ల మెజారిటీ అందించిన ఓటర్లకు మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.మంగళవారం ఓట్ల లెక్కింపు సందర్భంగా మానుకోట వెళ్ళిన మండల కాంగ్రెస్ నాయకులు బలరాం నాయక్‌కు భారీ మెజారిటీ అందించిన మిత్రపక్షాల నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి వైస్‌ఎంపీపీ బేతం రామకృష్ణ బచ్చు వెంకటరమణ మచ్చా నర్సింహారావు చెంచల రాము తదితరులు పాల్గొన్నారు.



## ఏపిలో టిడిపి, జనసేన గెలుపుతో సంబరాలు

*పినపాక, జూన్ 04, ప్రభాతవార్త*



ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి, జనసేక కూటమి అఖండ మెజార్టీతో గెలవడంతో మండల పరిధిలోని టిడిపి, జనసేన కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. మిఠాయిలు పంచారు. తెలంగాణలో రాబోయే రోజుల్లో టిడిపి క్రియాశీలక పాత్ర పోషిస్తుందని, ఆ పార్టీ నేతలు, కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా తెలుగు దేశం, జనసేన, బిజెపి కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం టిడిపి మండలాధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ధర్మరాజుల శంకర్‌లు మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు మొక్కవోని దీక్షతో కూటమి సమన్వయంతో భారీ విజయం సాధించినట్లు తెలిపారు. తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపి, జనసేన సత్తా చాటుతామని అన్నారు.మండలంలోని చింతల బయ్యారం, జానంపేటలో సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో కంటిపూడి వెంకన్న బాబు, తోట ప్రశాంత్, తోటరవి, గగ్గూరి కన్నయ్య, కురికూరి శ్రీనివాస్, పొనగంటి హరికృష్ణ, తోటరాజు (దోని), గగ్గూరి నాగరాజు, పడిగల తరుణ్, కప్ప కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి తోలకాలు

**జేసీబీ,5 ట్రాక్టర్లు సీజ్**

*కరకగూడెం,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని మోతె శివారు ఎర్రచెరువు నుంచి సోమవారం రాత్రి అక్రమంగా మట్టి తోలకాలు జరుగుతుండగా కరకగూడెం పోలీసులు 1 జేసీబీ,5 ట్రాక్టర్లు సీజ్ చేశారు.ఎస్సై ఎ రాజేందర్ తమ సిబ్బందితో పద్మాపురం గ్రామానికి వెళ్లి వస్తుండగా మట్టిలోడ్‌తో ట్రాక్టర్లు తారస పడినవి.మట్టి తోలకాల ప్రదేశానికి వెళ్లి పత్రాలను అడగగా వారిదగ్గర సరైన పత్రాలు లేక పోవడంతో 1 జేసీబీ,5 ట్రాక్టర్లను అదుపులోకి తీసుకొని పోలీస్టేస్‌కు తరలించి వాటిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు..ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ..వాహనదారులు తమ వద్ద బండికి సంబందించిన పత్రాలు కల్గి ఉండాలని, ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని లేని పక్షంలో వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని అన్నారు.

## మండలంలో బలరాం నాయక్‌కు 9440ఓట్ల మెజారిటీ

*అశ్వాపురం,జూన్04,ప్రభాతవార్త.*



పార్లమెంటు ఎన్నికలలో మహబూబాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌కు మండలంలో 9440ఓట్ల మెజారిటీ అందించిన ఓటర్లకు ఎంపీపీ ముత్తినేని సుజాత,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య కృతజ్ఞతలు తెలిపారు.బలరాం నాయక్ మెజారిటీకి కృషిచేసిన మిత్రపక్షాల నాయకులకు కార్యకర్తలకు పార్టీ శ్రేణులకు అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు.

# జోరు కొనసాగించిన హస్తం

తిరుగులేని ఆధిక్యంతో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి -సమీప బీజేపీ అభ్యర్థిపై **2,22,249**తో కాంగ్రెస్ విజయబావుటా

కాంగ్రెస్ కంచుకోటగా భువనగిరి జిల్లా - కాంగ్రెస్ శ్రేణుల్లో మరింత ఉత్సాహం

తొలిసారిగా పార్లమెంట్‌లో అడుగు పెట్టనున్న చామల





**భువనగిరి, ప్రభాతవార్త :** ప్రత్యర్థులను అంచనాలను తలకిందులు చేస్తూ రికార్డు స్థాయిలో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయకేతనం ఎగురవేశారు. కౌంటింగ్ తొలిరౌండ్ నుంచి మొదలుకొని 22వ రౌండ్ వరకు హస్తం హవానే కొనసాగింది. భువనగిరి పార్లమెంట్ పరిధిలో ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, జనగామ అసెంబ్లీ పరిధిలోని 18,08,585 ఓట్లు ఉండగా 13,88,659 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం నిర్వహించిన కౌటింగ్ ఫలితాలలో చామల కిరణ్‌కుమార్‌రెడ్డి 6,23,762 ఓట్లను సాధించారు. అలాగే బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్ 4,01,513 సాధించగా బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేశం 2,54,838 ఓట్లు, సీపీయం అభ్యర్థి 28,412 ఓట్లు, 23వ రౌండ్ కౌంటింగ్ ఫలితాలను సాధించారు. 23వ రౌండ్ పూర్తయ్యే సరికి 13,88,579 ఓట్లు లెక్కింపు పూర్తి అయ్యింది. ఓట్లు పోలయ్యాయి. సాయంత్రం 4 గంటలకు పోస్టల్ బ్యాలెట్ ఓట్లను తిరిగి కౌంటింగ్ చేయాలని పోటీలో ఉన్న కొంతమంది అభ్యర్థులు పట్టుపట్టడంతో తిరిగి లెక్కించే క్రమంలో తుది ఫలితాన్ని సకాలంలో వెల్లడించలేకపోయారు. కాగా .. కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికు మా తొలి రౌండ్‌లో 29,783, రెండవ రౌండ్‌లో 31,203, మూడవ రౌండ్‌లో 31,372, నాలుగవ రౌండ్‌లో 31,833, 5వ రౌండ్‌లో 29, 778, 6వ రౌండ్‌లో 32,147, 7వ రౌండ్‌లో 31,628, 8వ రౌండ్‌లో 33,527, 9వ రౌండ్‌లో 35,035, 10వ రౌండ్‌లో 31,790, 11వ రౌండ్‌లో 31,708, 12వ రౌండ్‌లో 31,512, 13వ రౌండ్‌లో 31,967, 14వ రౌండ్‌లో 34,438, 15వ రౌండ్‌లో 33,619, 16వ రౌండ్‌లో 32,624, 17వ రౌండ్‌లో 33,803, 18వ రౌండ్‌లో 26,493, 19వ రౌండ్‌లో 16,337, 25వ రౌండ్‌లో 12,614, 21వ రౌండ్‌లో 9,799, 22వ రౌండ్‌లో 9,321 ఓట్లు సాధించారు. 23వ రౌండ్‌లో 1,062 పోలయ్యాయి. అదేవిధంగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు మొదటి రౌండ్‌లో 19,983, రెండవ రౌండ్‌లో 22,708, 3వ రౌండ్‌లో 23,584, 4వ రౌండ్‌లో 20,044 ఓట్లు, 5వ రౌండ్‌లో 20,857 ఓట్లు, 6వ రౌండ్‌లో 20,256, 3వ రౌండ్‌లో 23,285, 8వ రౌండ్‌లో 23,343, 9వ రౌండ్‌లో 20,554, 10వ రౌండ్‌లో 22,436, 11వ రౌండ్‌లో 24,666, 12వ రౌండ్‌లో 22,292, 13వ రౌండ్‌లో 21,875, 14వ రౌండ్‌లో 20,607, 15వ రౌండ్‌లో 19,827, 16వ రౌండ్‌లో 17,714, 17వ రౌండ్‌లో 19,110, 18వ రౌండ్‌లో 15,500, 19వ రౌండ్‌లో 8,216, 20వ రౌండ్‌లో 6,240, 21వ రౌండ్‌లో 4040, 20వ రౌండ్‌లో 37,14, 23వ రౌండ్‌లో 325 పోట్లు పోలయ్యాయి. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసిన క్యామ మల్లేశం మొదటి రౌండ్‌లో 15,361, 2వ రౌండ్‌లో 13,619, 3వ రౌండ్‌లో 13,491, 4వ రౌండ్‌లో 14,042, 5వ రౌండ్‌లో 13,278, 6వ రౌండ్‌లో 13,177, 7వ రౌండ్‌లో 13, 740, 8వ రౌండ్‌లో 12,713, 9వ రౌండ్‌లో 14,631, 10వ రౌండ్‌లో 13,683, 11వ రౌండ్‌లో 13,094, 12వ రౌండ్‌లో 13,380, 13వ రౌండ్‌లో 12,952, 14వ రౌండ్‌లో 13,182, 15వ రౌండ్‌లో 13,141, 16వ రౌండ్‌లో 12,811, 17వ రౌండ్‌లో 12,512, 18వ రౌండ్‌లో 97,50, 19వ రౌండ్‌లో 4564,20వ రౌండ్‌లో 4581, 21వ రౌండ్‌లో 3206, 22వ రౌండ్‌లో 3241, 23వ రౌండ్‌లో 156 ఓట్లు నమోదయ్యాయి. ఇదిలా ఉండగా బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌పై కాంగ్రెస్ అభ్యర్థి 2,22,249 ఆధిక్యతతో తిరుగులేని విజయం సాధించారు. మధ్యాహ్నం 1 గంటకే తన విజయం ఖాయమని భావించిన కాంగ్రెస్ అభ్యర్థి కౌంటింగ్ కార్యాలయం ముందటకు వచ్చి అభిమానులకు విక్టరీ చూపించి తిరిగి కౌంటింగ్ హాల్‌లోకి వెళ్ళారు. భువనగిరి ఖిలాపై కాంగ్రెస్ పార్టీ తిరుగులేని విజయకేతనం ఎగురవేయడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నింపింది. ప్రశాంతంగా కౌంటింగ్ ప్రక్రియను ముగించేందుకు జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉండడంతో ఆయా పార్టీల నుంచి పోటీ చేసిన అభ్యర్థులు సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలీసు డిప్యూటీ కమీషనర్ రాజేష్‌చంద్ర గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి నిరంతరం పర్యవేక్షించారు. 12,356 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరి ఓటింగ్ పూర్తి అయినప్పటికి పోటీలో ఉన్న అభ్యర్థులు కొంతమంది తిరిగి లెక్కించాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారిని కోరగా తిరిగి లెక్కించే ప్రయత్నం చేస్తుండడంతో పూర్తి ఫలితం అందడానికి ఆలస్యం జరుగుతుంది.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### టీడీపీ విజయం పట్ల ముద్రగడ అద్వర్యంలో విజయోత్సవరాల్యీ



**ఇల్లందు,అర్బన్,జూన్, ప్రబాతవార్త4:** అంద్రప్రదేశ్‌లో ఆఖండ విజయం సాదించి మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్న నారా చంద్రబాబుకు నియోజకవర్గ కోర్డినేటర్‌ముద్రగడ వంశీ నేతృత్వంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగ పట్టణంలో భారీ విజయోత్సవర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగ అయనమాట్లాడుతూ, అంద్రప్రదేశ్‌లో రావనాసుడి పాలన అంతమై రామరాజ్యం వచ్చిందన్నారు. టీడీపీ చరిత్రలోనే కనివిని ఎరుగని విజయాన్ని పొందిందిన్నారు. ఇందుకు సహకరించిన జనసేన, బిజేపి అంధ్ర ఓటర్లుకు కృతజ్ఞతలు తెలిపారు. నేటి నుంచి అంద్రప్రజలు సుఖంగా ప్రశాంతగ నిద్రపోతారాన్నరు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### టిడిపి నాయకులు సంబురాలు



**కరకగూడెం, ప్రభాతవార్త:** ఆంద్రప్రదేశ్ రాష్ట్రంలో మంగళవారం వెలువడిన ఎన్నికలు ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ గెలుపొంది ఆ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న సందర్భంగా కరకగూడెం మండల కేంద్రంలో తెలుగుదేశంపార్టీ కార్యకర్తలు బానా సంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో కరకగూడెం మండల అద్యక్షలు శిరిశెట్టి కమలాకర్, తెలంగాణ ఆదివాసీ రాష్ట్ర నాయకులు చందా మధు. పాయం లక్షినారాయణ తధితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఘన విజయంతో పార్టీ నాయకుల సంబరాలు



**నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త**

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ గెలుపు సందర్భంగా మంగళవారం ఇటుకాలపల్లి గ్రామ పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అద్యక్షులు దూపటి మల్లయ్య, మాజీ ఎంపిటిసి సభ్యులు కట్ల సుధాకర్, సొసైటి వైస్ చైర్మన్ మేర్గు శ్రీనివాస్, మండల యూత్ ఉపాధ్యక్షులు భూక్య శివ, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు మెడబోయిన కనకయ్య, గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారపు స్వామి, వేముల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిట్టల కుమార్, రజిని, ఉల్లంగుల సాంబయ్య, శానబోయిన చేరాలు, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బొడిగె క్రాంతికుమార్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మండల రితీష్, నాయకులు వారిపల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో బలరాం నాయక్ గెలుపొందిన సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు టపాసులు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా పెండ్యాల హరిప్రసాద్, అధ్యక్షులు బండి శివకుమార్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సింగం ప్రశాంత్, రామాలయ కమిటీ చైర్మన్ కొమ్మరెడ్డి సుధాకర్ రెడ్డి, ఆంజనేయస్వామి గుడి చైర్మన్ బెజ్జంకి వెంకటేశ్వర్లు, యువజన నాయకులు పోలిశెట్టి భాను ప్రకాష్, రామారపు రాము, ముద్రబోయిన శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో....**

మహబూబాబాద్ ఎంపిగా పోరిక బలరామ్‌నాయక్ గెలుపొందిన సందర్భంగా మండలంలోని గిర్నిబావిలో మంగళవారం కాంగ్రెస్ శ్రేణులు టాపాకాయలు, స్వీట్లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు, నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు చెన్నూరి కిరణ్‌రెడ్డి, మట్ట రాజు, కొలగాని రవి, మాదాసి సాంబయ్య, కొలిపాక బిక్షపతి, శంకేషి రమేష్, ఏడెల్లి శ్రీనివాస్‌రెడ్డి, దంజ్యానాయక్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో.....**

మహబూబాబాద్ ఎంపిగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరామ్‌నాయక్ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బానాసంచా పేల్చి మిఠాయిలు పంపకం చేపట్టడంతో పాటు నృత్యాలు, చేసి సంబరాలు చేసుకున్నారు.

## జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఘన విజయంతో అంబరాన్ని అంటిన పార్టీ శ్రేణుల సంబరాలు

నర్సంపేట, జూన్ 4, ప్రభాతవార్త



జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ఘన విజయంతో నర్సంపేటలో అంబరాన్ని అంటిన పార్టీ శ్రేణుల సంబరాలు చేసుకున్నారు.జన సైనికులతో కలిసి నర్సంపేట పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలిలో ప్రజలకు స్వీట్లను పంపిణీ చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ మేరుగు శివకోటి యాదవ్, ఆనందోత్సాహంతో పార్టీ శ్రేణులు రంగులు పూసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన పవన్ కళ్యాణ్ గెలుపు రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి,జనసేన 21/21 సీట్లు సాధించడం గొప్ప విషయం,రేపు తెలంగాణలో జనసేన పార్టీ బలోపేతంకు గొప్ప నాంది.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి గెలుపు సునామి ప్రజల్లో వచ్చిన గొప్ప మార్పుకు సంకేతమాని అన్నారు.ఈ వేడుకలలో నర్సంపేట నియోకవర్గ జనసేన పార్టీ నాయకులు వంగ మధు, ఒర్సు రాజేందర్, బొబ్బ పృథ్వీరాజ్, రొడ్డ శ్రీకాంత్, షేక్ హుస్సేన్, మిలాన్, గంగుల రంజిత్, డేవిడ్, నాగరాజు, పోషాల కార్తీక్, రాపోలు సురేష్, శ్యాం నవజీవన్ పాల్గొన్నారు.

## విద్యుద్ఘాతంతో పాడిగేదె మృతి

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త



విద్యుత్ షాక్‌తో పాడిగేదె మృతిచెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో మంగళవారం నెలకొంది. గ్రామంలోని మంద రమేష్ అనే రైతుకు చెందిన పాడిగేదె రోజు మాదిరిగానే మేత కోసం పంట పొలాల వద్దకు తీసుకెళ్లారన్నారు. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు సమీపంలోని 11 కేవి విద్యుత్ తీగ తగిలాయన్నారు. దీంతో పాడిగేదె అక్కడికక్కడే మృతిచెందిందన్నారు. సుమారు దీని విలువ రూపాయలు 80వేలు ఉంటుందన్నారు. గేదె మృతిపట్ల రమేష్ కుటుంబ సభ్యులు ఎంతో విచారం వ్యక్తం చేశారు. కాగా విద్యుత్ అధికారుల తప్పిదం మూలంగానే ఈ ప్రమాదం జరిగిందని వారన్నారు. అనంతరం విషయం తెలుసుకున్న పశువైద్యాధికారి మాంజిలాల్‌తో పాటు విద్యుత్ ఏఈ ఘటన స్థలానికి చేరుకొని వివరాలు తెలుసుకున్నారు.

## బలరామ్‌నాయక్ గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబురాలు

చెన్నారావుపేట, జూన్ 4, ప్రభాతవార్త

లోక్‌సభ ఎన్నికల్లో ఎంపిగా బలరామ్‌నాయక్ భారీ మెజార్టీతో గెలుపొందడంతో మండల కేంద్రం చెన్నారావుపేటలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబు రాలు జరుపుకున్నారు. కనీవిని ఎరుగని రీతిలో మెజార్టీ రావడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. చెన్నారావుపేట మండలం



నుండి గత అసెంబ్లీ ఎన్నికల మెజార్టీ కంటే రెట్టింపు మెజార్టీ రావడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు. ఇందుకు ఎన్నికల్లో సహకరించిన వారందరికి వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో బానాసంచాపేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, తప్పెట రమేష్, జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి, మధుసూధన్‌రెడ్డి, నర్సయ్య గౌడ్, బండి హరీష్, కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, జోరు వీరయ్య, లక్క రాజు, వెంకటేశ్వర్లు, ఈర్యనాయక్, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు అభినందనలు తెలిపిన ఎంఎల్ఏ జారె

దమ్మపేట రూరల్ ,జూన్ 4 ప్రభాతవార్త :

ఖమ్మం పార్లమెంట్ ఎన్నికలలో మిత్రపక్షాలు బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి ని ఈ నియోజకవర్గం నుండి దాదాపుగా 43 వేల మెజారిటీ అఃదించి గెలిపించిన నియోజకవర్గ ప్రజలందరికీ పేరు పేరునా దన్యవాదాలు తెలిపారు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు, మిత్రపక్షాల సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అందరికోసం పనిచేయాల్సిన భద్యత గెలుపొందినవారిపై ఉంటుందని గుర్తుచేశారు. ఓటమి పాలైన అభ్యర్దుల కార్యకర్తలను, గానీ వారి అభిమానులను గానీ ఎక్కడా చిన్నచూపుతో చూడకుండా సోదరభావంతో కలిసి ప్రయాణించాలని కార్యకర్తలకు సూచించారు. మండల కేంద్రంలో పలువురు కాంగ్రెస్ నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి బైక్ ర్యాలీ చేశారు.

## సంబరాల్లో మునిగిన కూటమి ఫ్యాన్స్



దమ్మపేట,ఏజెన్సీ,జూన్,4,ప్రభాతవార్త ;

ఆంధ్ర ప్రదేశ్ అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో విజయం తెలుగుదేశం,జనసేనా,బిజెపి కూటమి అత్యదిక స్థానాలు కైవశం చేసుకోవటంతో దమ్మపేట మండల కేంద్రంలో తెలుగుదేశం,జనసేనా, బిజెపి అభిమానులు బైక్ ర్యాలి నిర్వహించి,టపాసులు కాల్చి కేక్ కటేచేసి అందరికి పంచి సంబరాలో మునిగారు.ఈ సందర్బంగా దమ్మపేట మండల జనసేనా పార్టీ అధ్యక్షుడు ఎస్.కె.రహిం,తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఎండి.వలిపాషా మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ ఏన్నికలలో తెలుగుదేశం 136 సిట్లు,జనసేనకు 21,బిజెపి 8 అసెంబ్లి,21 ఎంపి స్థానలలో పోటిచేసి అఖండ విజయం సాధించి చరిత్ర సృష్టించిదని ఆంధ్ర ఎన్నికలలో జగన్ పాలనకు చమరగీతం పాడి కూటమికు స్పష్టమైన మెజారిటి ఇచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

## పేటలో టిడిపి, జనసేన సంబురాలు



అశ్వారావుపేట రూరల్, జూన్ 4 ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి భారీ విజయం సాధించడంతో అశ్వారావుపేట పట్టణంలో బుధవారం టిడిపి, జనసేన కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. ఈసందర్భంగా స్థానిక రింగ్‌రోడ్ సెంటర్‌లో నాయకులు కేక్ కట్‌చేసి స్వీట్లు పంచుకున్నారు. బాణసంచా కాల్చి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నియోజకవర్గ ఇంచార్జి కాట్రం స్వామిదొర, జనసేన అభ్యర్థిని ముయ్యబోయిన ఉమాదేవి, జనసేన నియోజకవర్గ ఇంచార్జి డేగల రామచంద్రరావు, నార్లపాటి శ్రీను, వినోద్, గోపి, బాబి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త

ప్రమాదవశాత్తు విద్యుదాఘాతం కారణంగా వ్యక్తి మృతి చెందిన సంఘటన మంగళవారం నార్కట్‌పల్లి మండల కేంద్రంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన జొర్రిగల శ్రీనివాస్ (45) తండ్రి సత్తయ్య , మేదరి కులవృత్తి చేసుకునే వ్యక్తి మంగళవారం తనకు చెందిన వెదురు బొంగులు షాపుకు వెళ్ళి వుడ్ కటింగ్ మిషన్‌తో వెదురు బొంగులను కట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు మిషన్ ద్వారా అతని కాళ్ళకు విద్యుత్ వైర్లు తగిలి షాక్ తగిలి క్రింద పడిపోయాడు.విషయాన్ని గమనించిన కుటుంబ సభ్యులు జొర్రిగల సాయి నవ్య మరియు కుటుంబ సభ్యులు వెంటనే 108 కి సమాచారం అందించి కామినేని ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మతి చ,ఎందినట్లు వైద్యులు ధృవీకరించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.




అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి

## ఘనంగా శ్రీ గణపతి, కాశీ విశ్వేశ్వరస్వామి వార్షికోత్సవం

దమ్మపేట,ఏజెన్సీ,జూన్,4,ప్రభాతవార్త ;

మండల పరిధిలోని మల్కారం,పెద్ద గొల్లగూడెం రోడ్డులో వేంచేసియున్న శ్రీ గణపతి కాశీవిశ్వేశ్వరస్వామి 3 వ వార్షికోత్సవం మోదుకురి గోవిందం అధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహిచారు.సోమవరం తెల్లవారు జామునుండి స్వామి వారి అభిషేకాలు,శివా పార్వతుల కళ్యాణం,జాగారం వంటి కార్యక్రమాలు నిర్వహించారు.కార్యక్రమాలలో భక్తులు పాల్గోని పూజ కార్యక్రమాలు నిర్వహించారు.అనంతరం స్వామి వారి దేవాలయం వద్ద అన్నదాన కార్యక్రమన్ని నిర్వహించారు.ఆలయ పూజారి గోవిందం మాట్లాడుతూ ఆలయం వద్ద కోనేరు నిర్మాణం చేపడుతున్నమని,భక్తులు అందరు కోనేరు నిర్మాణానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్కారం,గొల్లగూడెం,లచ్చపురం గ్రామ ప్రజలతో పాటు చుట్టుప్రక్కన గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

## బిజెపి కార్యాలయంలో సంబురాలు



దమ్మపేట రూరల్ ,జూన్ 4 ప్రభాతవార్త :

మంగళవారం వెలువడిన పార్లమెంట్ ఎన్నికలలో అత్యధిక స్థానాలు గెలుపొందిన సందర్భంలో మండల బిజెపి కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు దారా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ బిజెపి నరేంద్రమోడీని మళ్ళీ మూడవసారికూడా ప్రధానిగా చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నారని అన్నారు. దేశ భద్రత, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టంగా ఉంచడంలో, శత్రు దేశాలను మన దేశం వైపుకు రాకుండా కాపాడటంలో దేశ ప్రధానిగా ఎన్నో సేవలు అందించారని అన్నారు. అందుకే ప్రజలు మళ్ళీ బిజెపి పార్టీకే పట్టం కట్టారని , ఈ సంతోష సమయంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి పసుపులేటి నాగరాజు, గూడ ముత్యాలరావు,తాళ్ళ దుర్గయ్య,పూచి ప్రసాద్,చిలకా నర్సింహారావు, మల్లికార్జునరావు, గణపతి,పసుమర్తి పుల్లారావు,దొడ్డా సతీష్, కంచర్ల శ్రీనివాసరావు, కొప్పుల వెంకట్ తదితరులున్నారు.

## ఎల్ఓసి చెక్కును అందించిన ఎంఎల్ఏ

దమ్మపేట రూరల్ ,జూన్ 4 ప్రభాతవార్త :



మండల పరిధిలోని నాగుపల్లి గ్రామానికి చెందిన వడ్లానపు రామాను జమ్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉండటం తో ఉన్నత వైద్యం కోసం ఇబ్బందులు పడుతున్న క్రమంలో ముందస్తుగా వైద్యఖర్చుల నిమిత్తం ఎల్‌ఓసి చెక్కును శాసనసభ్యులు జారె ఆదినారాయణ మంగళవారం అందించారు. హైదరాబాద్‌లో నిమ్స్ వైద్యశాలలో వైద్యఖర్చుల కోసం ఎదురుచూస్తున్న రామానుజమ్మ కు అడగకుండానే తన భర్త పడుతున్న భాదను గ్రహించి అక్కడే ఉన్న ఎంఎల్ఏ కంగాజేను కొని వెంటనే అక్కడికక్కడే ఎల్ఓసి చెక్కును మంజూరు చేయించినట్లు భాదితురాలి భర్త తెలిపారు. మంగళవారం నాగుపల్లిలోని భదితురాలి ఇంటికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితి గురించి పూర్తిగా తెలుసుకొని ఎల్‌ఓసి చెక్కు అందించారు. మిగతా ఏదైనా అత్యవసరం ఐతే ఫోన్ చేయండంటూ వ్యక్తి గత నంబరు ఇచ్చారు. బాదితులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగుదేశం పార్టీ అతిపెద్ద విజయం

**కారేపల్లి, జూన్ 4, ప్రభాతవార్త :**
ఆంధ్రలో నియంత పాలనకు ఓటు ద్వారా ప్రజలు బుద్ది చెప్పారని అధికారంతో ప్రజలను హింసిస్తే అలాంటి అధికారం ఎక్కువ కాలం నిలబడదని నిరూపిస్తూ ఖమ్మం జిల్లా తెలుగుదేశం అధికార ప్రతినిధి మండేపూడి శ్రీనివాసరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం భారీ గెలుపు సాధించిన నేపథ్యంలో మంగళవారం సింగరేణి మండల కేంద్రంలోని





ఎన్టీఆర్ విగ్రహం వద్ద బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచారు. అనంతరం ఆయన నివాసంలో మండేపూడి మాట్లాడుతూ మే 13న జరిగిన ఎన్నికలలో సుదీర్ఘ ఉత్కంఠత తర్వాత వెలువడిన ఫలితాలలో తెలుగుదేశం ఒంటరిగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా సీట్లు సాధించడం సంతోషకరమైన విషయం అన్నారు. జగన్ అరాచక పాలనను అంతంచేసిన ఆంధ్ర ప్రజలందరికీ ఖమ్మం జిల్లా, సింగరేణి మండల ప్రజల తరపున శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణలో టిఆర్ఎస్ నేతలు జగన్ మోహన్ రెడ్డికి మద్దతు పలుకుతూ ప్రసంగాలు చేశారని తెలంగాణలో టిఆర్ఎస్ ను, ఆంధ్రాలో వైసీపీను ప్రజలు ఛీత్కరించి ఇద్దరి తెరవెనుక స్నేహాన్ని బయటపెట్టారన్నారు. కూటమితో తెలుగుదేశం రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద విజయంగా అభివర్ణించారు. ప్రజలను ఇబ్బంది పెట్టిన మంత్రులు సైతం ఓడిపోయారని అన్నారు. అధికార మదంతో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో వ్యక్తిగత దూషణలతో చంద్రబాబును ఘోరంగా అవమానపరిచారని ఆ సందర్భంగా మరల ముఖ్యమంత్రిగా మాత్రమే ఈ సభలో అడుగుపెడతానని చంద్రబాబు శపదం చేశారని, నేడు ఆ శపదాన్ని నిజం చేస్తూ అత్యధిక స్థానాలలో విజయం సాధించారన్నారు. తెలంగాణలో స్థానిక కారణాల వల్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన రామ సహాయం రఘురామారెడ్డికి మద్దతు తెలిపామని భారీ మెజారిటీతో గెలిచిన రామ సహాయం



రఘురామారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గ్రామ శాఖ అధ్యక్షుడు కార్యదర్శులు దుగ్గినపూడి కొండలరావు, చిన్ని శ్రీనివాసరావు, మండల తెలుగు యువత అధ్యక్షులు కొత్త వెంకట్, జిల్లా తెలుగు యువత నాయకులు గంగరబోయిన శ్రీనివాసరావు, సింగరేణి మండలం గ్రామ శాఖల బాధ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కష్టాల్లో తోడుండేది కమ్యూనిస్టులే

**కారేపల్లి, జూన్ 4,, ప్రభాతవార్త :**
అధికారం, గెలుపు, ఓటములు పక్కనపెట్టి ప్రజల కష్టాల్లో తోడుండేది కమ్యూనిస్టులే అని సీపీఐ ఎం జిల్లా కార్యదర్శినున్నా నాగేశ్వరరావు అన్నారు. కారేపల్లి మండలం గాదెపాడులో మంగళవారం సీపీఐ ఎం సీనియర్ నాయకులు భూక్యా జగ్యా సంస్మరణ సభ ఎండీ. ఇస్మాయిల్ అధ్యక్షతన జరిగింది ఈ సభలో నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ అధికార పీఠంపై ఎవరున్నా పేదల సమస్యలను, పాలకవర్గ తప్పులను ఎత్తిచూపే సత్తా సీపీఐ ఎం కు ఉందన్నారు. సమసమాజ స్థాపన ప్రజాచైతన్యంతో సాధ్యమన్నారు. ప్రలోభాలకు లొంగని వాడే అవినీతిపై పోరాడగలడు,



నిలదీయగలడన్నారు. సీపీఐ ఎం కార్యకర్తగా ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా తుదివరకు పార్టీపై విశ్వాసం ఉంచిన నిజమైన నాయకుడు జగ్యా అని కొనియాడారు. మూడు పర్యాయాలు మత్స్యసహకార సంఘం అధ్యక్షులు ఉండి అందరిని ఏకతాటిపై నడిపిన క్రమశిక్షణ కల్గిన వ్యక్తి అని అన్నారు. తన కుటుంబాన్ని సైతం అదే క్రమశిక్షణలో సాగేలా తీర్చిదిద్దారని తెలిపారు. అంతకుముందు జగ్యా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మెరుగు రమణ, మండల కార్యదర్శి కే. నరేంద్ర, నాయకులు వజ్జా రామారావు, దాసరి మల్లయ్య, బానోత్ బన్సీలాల్, భూక్యా లక్ష్మన్, కేసగాని రాంమ్మూర్తి, కరపటి సీతారాములు, వీరబోయిన వీరన్న, ఎంపీటీసీ భూక్యా సోనీజామ్మా, మాజీ సర్పంచ్ కేలోత్ స్వప్న సూర్యకుమార్, గ్రామస్తులు జంపాల వెంకటేశ్వర్లు, శ్రీనివాసరెడ్డి, భూక్యా పూర్యా, సోమ్లా, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# జేవీఆర్ ఓసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

## ఐఎటియుసి నాయకులు

**సత్తుపల్లి, జూన్ 04, ప్రభాతవార్త:**
సత్తుపల్లి జేవీఆర్ ఓసీ ఉద్యోగులు మరియు వివిఆర్ కాలనీలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని జలగం వెంగళరావు ఓసి ప్రాజెక్టు అధికారి ప్రహల్లాద్‌ను మంగళవారం ఐఎన్టియుసీ నాయకులు కలిసి వివరించారు. జేవీఆర్ ఓసీ డంపర్స్ పార్కింగ్ యార్డ్ ఎక్స్‌టెన్షన్ చేయించాలని, డంపర్ల మరమ్మతులకు సంబంధించిన స్పేర్‌పార్ట్స్ అందించాలని, ఓవర్ మెన్ రూమ్ ఎక్స్‌టెన్షన్ నూతన డీజిల్ బ్రోజర్ ప్రారంభించాలని, ఉద్యోగులకు ష్లేడులు పెంచాలని, ఇన్సెంటివ్ తదితర ఇతర సమస్యలు పరిష్కరించాలని పీవోను కోరడం జరిగింది. అదే విధంగా సత్తుపల్లి ఉద్యోగులు నివశించే పీవీఎన్ కాలనీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని, సూపర్ బజార్, కమ్యూనిటీ హాల్, ఆర్‌ఓ వాటర్ ప్లాంట్,వాకింగ్ పార్క్, ఓపెన్ జిమ్ పార్కు, కాలనీ కాంపౌండ్, చుట్టూ లైటింగ్ తదితర సమస్యలు



పరిష్కరించాలని కోరారు. కార్మికుల సమస్యలపై పీవో ప్రహల్లాద్ స్పందిస్తూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని ఐఎటియుసీ నాయకులకు హామీ ఇచ్చారు. పీవోను కలిసిన వారిలో ఐఎన్టియుసీ బ్రాంచ్ నాయకులు బట్టి విక్రమార్క, తీగల క్రాంతి కుమార్, నాగ ప్రకాష్, ఫిట్ సెక్రటరీ రామారావు, సురేష్, లింగమూర్తి, నరేష్, నాగ ప్రకాష్, కోటి , ఐవి రెడ్డి, గాదె వెంకటేశ్వర్లు, రామస్వామి, కె. శ్రీనివాస్, సత్యనారాయణ, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.




## కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు

### కారేపల్లి క్రాస్ రోడ్డు వద్ద టిడిపి జనసేన ర్యాలీ



**కారేపల్లి, జూన్ 4, ప్రభాతవార్త :**
సింగరేణి మండలం కారేపల్లి క్రాస్ రోడ్ వద్ద టిడిపి నేత విశ్వనాథపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు బొగ్గారపు ముఖర్జీ జనసేన కార్యకర్తల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వాహించారు ఏపీలో టిడిపి అధినేత కూటమిల ఆధ్వర్యంలో అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ విజయాన్ని సాధించిన క్రమంలో నేతలు కార్యకర్తలు బాణసంచా కాలుస్తూ నృత్యాలు చేస్తూ విశ్వనాథపల్లి వరకు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా జిల్లా టిడిపి అధికార ప్రతినిధి మండెపూడి శ్రీనివాసరావు బొగ్గారపు ముఖర్జీలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో నియంత పాలనకు స్వస్తి పలుకుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కై అనే ఆయుధంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు అన్నారు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి జరగాలంటే చంద్రబాబుతో సాధ్యమవుతుందని భావించిన అన్ని వర్గాల వారు టిడిపి కూటమికి బ్రహ్మరథం పట్టారన్నారు ప్రజలను ఇబ్బంది పెట్టిన మంత్రులు సైతం ఓడిపోయారని అన్నారు. అధికార మదంతో ఆంధ్ర ప్రదేశ్ శాసనసభలో వ్యక్తిగత దూషణలతో చంద్రబాబును ఘోరంగా అవమానపరిచారని ఆ సందర్భంగా మరల ముఖ్యమంత్రిగా మాత్రమే ఈ సభలో అడుగుపెడతానని చంద్రబాబు శపదం చేశారని, నేడు ఆ శపదాన్ని నిజం చేస్తూ అత్యధిక స్థానాలలో విజయం త సాధించారన్నారు. తెలంగాణలో స్థానిక కారణాల వల్ల ఖమ్మం పార్లమెంట్ సభ్యుడిగా పోటీ చేసిన రామ సహాయం రఘురామారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సాయిని శ్రీకాంత్ రాకేష్ అంజయ్య హలవత్ పండు అక్కినపల్లి రవి తాతా వేణు జనసేన నాయకులు బానోత్ పండు పోగాకు సాయి వంశి పాల్గొన్నారు.

### సంక్షేమానికి పథకాలకు ప్రజలు ఆమోదం

**కారేపల్లి, జూన్ 4,, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పార్లమెంటు ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించి తమ ఆమోదం తెలిపారని మాజీ మండల రైతుబంధు కన్వీనర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుగులోత్ శ్రీను నాయక్ అన్నారు. కారేపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఇచ్చిన హామీలన్నింటినీ నెరవేరుస్తోందన్నారు. 6 గ్యారంటీలు పక్కాగా అమలు చేయడంతో పాటు, ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తోందని, అందుకే ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్రంలో 8 ఎంపీ స్థానాలకు కాంగ్రెస్ అభ్యర్థులకు మన రాష్ట్ర ప్రజలు పట్టం కట్టారన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగుతోందని, ఆగస్టు 15 కానుకగా రైతులకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా శ్రీను నాయక్ పేర్కొన్నారు.

### పవన్ విజయం - అభిమానుల సంబరాలు

**నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో భాగంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కూటమితో కలిసి ఘన విజయం సాధించిన నేపథ్యంలో పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం మండల అధ్యక్షుడు పుల్లెంల వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో ఆయన అభిమానుల సంబరాలు మిన్నంటాయి.స్థానిక బస్టాండ్ ఆవరణలో పవన్ భారీ ఫ్లెక్సీని ఏర్పాటు చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుతూ తమ అభిమానాన్ని చాటుకున్నారు. సినిమాల్లోనే కాదు నిజజీవితంలో కూడా ధర్మం న్యాయం అందరికీ అందాలనే లక్ష్యాలతో రాజకీయాల్లోకి వచ్చి అదే నిబద్ధతతో ప్రజలకు సేవలందించాలనే ఆయన తపనను గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబరాన్నంటిన టిడిపి సంబరాలు





*తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త*

రాజకీయంగా చైతన్యవంతమైన తల్లాడలో ఆంధ్రాలో టిడిపి గెలవడం పట్ల ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. మొన్నటి వరకు తల్లాడ మండలం జిల్లాలోనే టిడిపికి కంచుకోటగా ఉండగా, ఇటీవల మండల నాయకులు కకావికలమై కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో చేరగా ఇటీవల అసెంబ్లి ఎన్నికల్లో కాంగ్రెస్‌కు సంపూర్ణ మద్దతు ప్రకటించిన కార్యకర్తలు మంగళవారం ఫలితాలు వెలువడిన నేపథ్యంలో ఆంధ్రాలో టిడిపి విజయఢంకా మోగించడంతో మండల టిడిపి నాయకులతో పాటు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లో ఉన్న నాయకులు టిడిపి చేపట్టిన సంబరాల్లో పాల్గొనడం ఆశక్తి కలిగించింది. టిడిపికి సరైన నాయకత్వం లేకపోవడంతో కాంగ్రెస్‌కు మద్దతుకు పలకాల్సి వచ్చిందని, టిడిపి గెలుపుతో తమలో ఆత్మస్థైర్యం పెరిగిందని నీలాద్రి ఆలయ కమిటి చైర్మన్ పోట్రు రామలక్ష్మణ్ అన్నారు. అయితే మండల టిడిపి అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో మాజీ ఎంపిపి సరికొండ లక్ష్మీపద్మావతి గృహం వద్ద కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు కూచిపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆంధ్రాలో ఎన్ని వేధింపులు ఎదురైనా చంద్రబాబు నాయుడు ఆత్మస్థైర్యం ముందు జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కుప్పకూలిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ ఆవిర్భావంలో ఉన్న వేమిశెట్టి వెంకటేశ్వరరావు, నాసగోని సురేష్, సరికొండ శ్రీనివాసరాజు, నారపోగు ప్రసాద్‌లతో పాటు పోలేపల్లి నాగేశ్వరరావు, ఎండి. బాబు, గుండ్ల నాగయ్య్య, సరికొండ బ్రదర్, మొక్కా కృష్ణార్జునరావు, కొమ్మినేని రాము, కొమ్మినేని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

హర్షం...

ఆంధ్రాలో తెలుగుదేశం ప్రభుత్వం భారీ విజయం సాధించడం పట్ల బీఆర్ఎస్ నాయకులు దగ్గుల శ్రీనివాసరెడ్డి హర్షం వెల్లిబుచ్చారు. తెలుగుదేశం పార్టీ అంటే పేదాల పక్షాన పోరాడే పార్టీ అని, బడుగు, బలహీన వర్గాల కోసమే టిడిపి ఆవిర్భవించిన విషయం మరో సారి స్పష్టమైందని అన్నారు.

# నియోజకవర్గంలో సంబరాలు జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు



*సత్తుపల్లి, జూన్ 04, ప్రభాతవార్త:*

ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా ఆర్. రఘురామిరెడ్డి భారీ మెజార్టీ సాధించడంతో సత్తుపల్లి నియోజకవర్గంలో సత్తుపల్లి, వేంసూరు, కల్లూరు, తల్లాడ, పెనుబల్లి మండలాల్లో ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నేత డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్‌ల ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు టపాసులు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. మాధురి పంక్షన్ హాల్ నుండి సత్తుపల్లి బస్టాండ్ రింగ్ రోడ్డు వరకు కాంగ్రెస్ కార్యకర్తలు, అభిమానులు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో రాష్ట్ర యువ నాయకుడు తుమ్మల యుగేంధర్, మరియు కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ల నర్సింహారావు, దొడ్డా శ్రీనివాసరావు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమల్‌పాషా మరియు కౌన్సిలర్లు దూదిపాల రాంబాబు, గ్రాండ్ మౌలాలి, కంటె నాగలక్ష్మీ, మందపాటి పద్మవతి జ్యోతి, సొసైటీ ఉపాధ్యక్షులు గాదె చెన్నారావు పలువురు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

గంగారంలో సంబరాలు : -

మండల పరిధిలోని గంగారం గ్రామంలో కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి ఆర్. రఘురామిరెడ్డి విజయం సాధించడంతో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు దాసరి వెంకట రామిరెడ్డి (చిట్టి నాయన ) తనయుడు వ్యాపార వేత్త, మండల కాంగ్రెస్ యువ నాయకుడు దాసరి మధుమోహన్‌రెడ్డి అనుచరులు కోలగట్ల చెన్నకేశ్వరరావు, కావేటి అప్పారావు, కరాటే రమేష్, జల్లిపల్లి వాసు, కర్నాటి వెంకట్రావు, కోటమర్తి రమేష్, కె.జవహర్‌లాల్, మోహనాచారి, చిన్న వెంకటేశ్వరరావు, బాలాజీ,

బండారు జగదీష్, అబ్బుల్‌రావు, బెజవాడ శ్రీనివాసరావు తదితరుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బాణా సంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఇదే రోజు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం కూటమి 165 స్థానాలు సాధించి ఈనెల 9వ తేదీన నాల్గవ సారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్న నారా చంద్రబాబు నాయుడు మరియు జనసేన అధినేత పవణ్ కళ్యాణ్‌కు వారి సహచరులందరికీ కూడా తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి సంబారాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొంతు భాస్కర్‌రావు, తెలుగు మహిళా నాయకురాలు బొంతు విజయలక్ష్మీ, పార్టీ నాయకులు పెద్ద సంబరాలు జరుపుకున్నారు.

# టిడిపి, జనసేన, బిజేపి సంబరాలు





*కల్లూరు, జూన్ 04, ప్రభాతవార్త*

ఆంధ్రాలో కూటమి విజయం సాధించడం పట్ల మంగళవారం ఆ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. జనసేన తెలంగాణ రాష్ట్ర కమిటి సెక్రటరి కటికలపూడి కళ్యాణ కిషోర్, రాష్ట్రాల టిడిపి నాయకులు జాస్తి శ్రీనివాసరావు, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు బానోతు చిట్టిబాబు, మాజీ ఎంపిటిసి పోటు శ్రీనివాసరావు, కట్టా గోపాలరావు, బిజేఇ మండల నాయకులు అనిల్‌కుమార్, టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రధాన సెంటర్ వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంపిణీ చేశారు. అలాగే టిడిపి సీనియర్ నాయకులు రాధాకృష్ణమూర్తి హాస్పటల్ దగ్గర టపాసులు కాల్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కట్టా గోపాలరావు, పసుపులేటి సుబ్బారావు, అన్నవరపు రామారావు, నాగేశ్వరరావు, కాకర రామారావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## వేంసూరులో ఎన్డీఏ కూటమి సంబరాలు



*వేంసూరు, జూన్ 04, ప్రభాతవార్త:*

ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో తెలుగుదేశం పార్టీ,ఎన్టీఏ కూటమి అత్యధిక మెజార్టీతో విజయం సాధించడం పట్ల వేంసూరు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో తెలంగాణ టీడీపీ పార్టీ నాయకులు, కార్యరక్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల వ్యాప్తంగా ఉన్నటువంటి ఎన్టీఆర్ విగ్రహాల వద్ద టపాసులు కాల్చి కేక్ కట్ చేసి భారీ బైక్ ర్యాలీలతో జనసేన యువత పాల్గొని తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొంతు భాస్కర్‌రావు, బొంతు విజయలక్ష్మీ, మధు, బోలా, మురళీరెడ్డి, శోభనాచలం, నాని, చెన్నకేశవ, సుబ్బారావు, సత్యనారాయణరెడ్డి, కారుమంచి శ్రీను, జొన్నలగడ్డ వెంకటేఏశ్వరరావు, అరుణ్ కుమార్, చక్రాల రామకృష్ణ, పాల్గొన్నారు.




సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## తల్లాడలో కాంగ్రెస్ సంబరాలు



*తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త*

ఖమ్మం కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి భారీ మెజార్టితో విజయం సాధించడం పట్ల మండల కేంద్రమైన తల్లాడలో కాంగ్రెస్ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మట్టా రాగమయి ఆధ్వర్యంలో రఘురామిరెడ్డి విజయానికి కృషిచేసిన నాయకులకు, కార్యకర్తలకు, ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

## తల్లాడలో మండలంలో కాంగ్రెస్‌కు 12 వేల మెజార్టి

*తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త*

మొన్న జరిగిన అసెంబ్లి ఎన్నికల్లో బీఆర్ఎస్‌పై కాంగ్రెస్ అభ్యర్థి సాధించిన మెజార్టి కంటే ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో 12 వేలకు మెజార్టి రావడంతో కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దాదాపు మండలంలోని అన్ని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీకి ఊహించిన దాని కంటే ఎక్కువ మెజార్టి రావడంతో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు.

## కుట్టు మిషన్ వితరణ



*తల్లాడ, జూన్ 04, ప్రభాతవార్త*

తల్లాడ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేమిరెడ్డి వెంకట నారాయణరెడ్డి ఆధ్వర్యంలో వారి కుమారుడు ధనుంజయరెడ్డి జన్మదినం సందర్భంగా మంగళవారం లయన్ మిత్రులు ఎస్‌కె. కమల్ సంయుక్తంగా నిరుపేద మహిళ అల్లాపాషా జీవనోపాధి కొరకు కుట్టు మిషన్‌నువితరణ చేశారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ జాయింట్ ట్రెజరర్ కర్నాటి లక్ష్మారెడ్డి, ఎస్‌కె. కమల్, వేమిరెడ్డి సీతారాంరెడ్డి, గుర్రాల రామబ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

## చెర్వుగట్టులో మొక్కులు తీర్చుకున్న నాయకులు

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల ఫలితాలలో తమ అభిమాన నాయకుడు కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంటు అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్ష ఓట్లపైచిలుకు మెజార్టీతో ఘన విజయం సాధించిన సందర్భంగా స్థానిక నాయకులు పర్వతం వేణు తెలంగాణ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయంలో 108 కొబ్బరికాయలు కొట్టి తన మొక్కును సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చామల గెలుపును ఆశీర్వదించిన ప్రజలకు, సహాయ సమకారాలను అందించిన మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, నియోజకవర్గ పరిధిలోని శాసన సభ్యులందరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు సుపరిపాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని ప్రజలు తమ ఓటుతో తీర్పునిచ్చారని ఆయన తన హర్షాన్ని వ్యక్తం చేశారు.




నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం

# టిడిపి ,జనసేన కూటమి గెలుపు పట్ల సంబరాలు





*నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:*
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, బిజేపి, జనసేన పార్టీల కూటమి విజయం సాధించడం పట్ల మంగళవారం నేలకొండపల్లి నందు తెలుగుదేశం, బిజేపి, జనసేన పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. కేక్‌కట్ చేసి, బాణసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేసారు. పెద్దఎత్తున గ్రామంలో టిడిపి శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. ఆయా పార్టీల శ్రేణులు గట్టిగా నినాధాలు చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నలమాసు మల్లయ్య, మండల బిజేపి అధ్యక్షుడు మన్నె కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్, బిజేపి మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు షేక్.షరీఫుద్దీన్, టిడిపి మండల నాయకులు నూక హనుమంతరావు, గోగినేని వెంకట సీతారామారావు, పావులూరి వెంకటేశ్వరరావు, సూరపనేని రామకృష్ణ, అక్కినేని నాగేశ్వరరావు, స్వామి సాయిబాబా, టి.నాగేశ్వరరావు, తాడేపల్లి వెంకటేశ్వరరావు, కొడాలి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## నిర్ణీత ధరలకే విత్తనాలు, ఎరువులను రైతులకు డీలర్లు విక్రయించాలి



*కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:*
కామేపల్లి మండలంలో విత్తన, ఎరువులు, పురుగుమందుల డీలర్ల షాపులను ఖమ్మం డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ.శ్రీనివాస రావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డీలర్లకు పలు సూచనలు చేశారు. విత్తనాలు, ఎరువులను ఎమ్మార్పీ ధరల ప్రకారం అమ్మకాలు చేయాలని లేనిచో వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. డీలర్లు తప్పనిసరిగా నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులను రైతులకు విక్రయించాలని, స్టాకు బోర్డును ప్రదర్శించాలని, స్టాక్ బుక్ లో స్టాక్ ఎంట్రీ చేయాలని, రైతులకు రసీదులను ఇవ్వాలని కోరారు. రైతులకు రోజు వారి విత్తనాలు అమ్మిన సమాచారాన్ని ఫార్మర్ వైస్ సేల్స్ సీడ్ పర్టిక్యులర్ రిజిస్టర్ లో నమోదు చేయాలని అవగాహన కల్పించారు. ఎవరైనా నాణ్యత లేని విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అమ్మితే వారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారా దేవి, వ్యవసాయ విస్తరణ అధికారి బి.జగదీశ్వర్ పాల్గొన్నారు.

## చంద్రబాబు విజయంతో టిడిపి శ్రేణుల సంబరాలు



*కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త :*
ఏపిలో మహా కూటమి అధికారంలోకి రావడంతో కామేపల్లి మండల పరిధిలోని తాళ్లగూడెం, కామేపల్లి, ఊట్కూరు, జాస్తిపల్లి తదితర గ్రామాలల్లో టిడిపి శ్రేణులు ఆనందోత్సహంతో సంబరాలను మంగళవారం జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి జిల్లా నాయకులు పుచ్చకాయల సత్యనారాయణ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్టానికి శని వదిలిందని అన్నారు. అభివృద్ధి ప్రదాత చంద్రబాబు నాయుడుని గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు అందనున్నాయని అన్నారు. దేశ రాజకీయాల్లో చంద్రబాబు నాయుడు కీలకంగా మారనున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి టిడిపి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకొని వారి సమస్యలు పరిష్కరిచే దిశగా చంద్రబాబు నాయుడు పనిచేసాంతరని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు తెల్లబోయిన సురేష్, ప్రధాన కార్యదర్శి గోకర ఉపేందర్, ఉపాధ్యక్షులు పెరుగు రాము, నాయకులు నల్లమోతు శ్రీను, పుచ్చకాయల రామకృష్ణ, బొంగాని ఆంజనేయులు, అమర్, యర్రబోయిన ప్రభాకర్, చందు, వార్షిక్, బేబిన్, తిరుపతి రావు, నరేష్, యజ్ఞేష్ తదితరులు పాల్గొన్నారు. కామేపల్లి ˇ సంబరాల్లో టిడిపి నేతలు అజ్మీర హరి నాయక్, పేరసాని ప్రసాద్, జల్లి రాములు పాల్గొన్నారు.

## అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం



*కామేపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:*
రాజకీయాల్లో చరిత్ర సృష్టించాలన్నా దాన్ని తిరగరాయాలన్నా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, తాళ్లగూడెం ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, యువజన కాంగ్రెస్ మండల నాయకులు మాలోత్ బావ్ సింగ్ అన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అఖండ విజయం సాధించడం పట్ల మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. బలరాం నాయక్ ను కలిసి వారు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ బలరాం నాయక్ గెలుపునకు కృషి చేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు, బలపరిచిన వామపక్షాలు, టిడిపి శ్రేణులకు కూడా వారుప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలే పార్టీ అభ్యర్థిని గెలిపించాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు, అభిమానులు, ఎన్నికల్లో పార్టీకి మద్దతునిచ్చిన ఆయా పార్టీల శ్రేణులు పాల్గొన్నారు.

## సత్తుపల్లిలో బీజేపీ సంబరాలు



*సత్తుపల్లి, జూన్ 04, ప్రభాతవార్త:*
దేశ వ్యాప్తంగా జరిగిన పార్లమెంట్ ఎన్నికలు మూడవ సారి ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రధానిగా ఎన్నుకున్న ఓటర్లందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ ఆ పార్టీ మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ ఆధ్వర్యంలో సత్తుపల్లిలో మంగళవారం బాణాసంచా కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బీజేపీ, తెలుగుదేశం, జనసేన, ఎంఆఆర్‌పిఎస్ కూటమికి పెద్ద ఎత్తున ప్రజలు మెజార్టీ స్థానాలు గెలిపించి ఆంధ్రాలో ఎన్డీఏ కూటమికి సహకరించిన ఓటర్లందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేస్తూ సత్తుపల్లి సుభాష్ చంద్రబోష్ సర్కిల్ వద్ద బాణా సంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అలాగే ఖమ్మం బీజేపీ అభ్యర్థి త్రాండ వినోద్‌రావుకు 1 లక్షా 25 వేల ఓట్లు పోలవగా, ఒక్క రూపాయి కూడా ఇవ్వకపోయినా, పార్టీని ఆదరించిన ఓటరు దేవుళ్లందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అదే విధంగా తెలంగాణలో 8 ఎంపి స్థానాలు గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని, బీజేపీ జిల్లా నాయకుడు నాయుడు రాఘవరావు, ఆ పార్టీ నాయకుడు చాలి శివ యాదవ్, తెనాలి అశోక్, భానోత్ విజయ్, తెలుగుదేశం నాయకుడు పోట్రు వెంకట రామారావు, మల్లూరు మోహన్, చందు, వినుకొండ రమేష్, తిమ్మిడి రాంబాబు, జన సేన నాయకుడు ఆళ్ల నరేష్, శెట్టి సాయికుమార్, ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కే.వి.ఎల్ పోరాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలి




*నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:*
ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ఉద్యమించిన అమరజీవి కే.వి.ఎల్ పోరాట పటిమను విద్యార్థులు, యువకులు ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్ర నాయకుడు సివై పుల్లయ్య, పార్టీ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య పిలుపు నిచ్చారు. మంగళవారం నేలకొండపల్లి లోని పాతబస్టాండ్ వద్ద సిపిఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ ఆధ్వర్యంలో అమరజీవి కే.వి.ఎల్ 40వ వర్ధంతిసభ పార్టీ సీనియర్ నాయకుడు పగిడికత్తుల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కే.వి.ఎల్ చిత్రపటం వద్ద పలువురు నాయకులు పూలు జల్లి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ మాస్‌లైన్ జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు, డివిజన్ నాయకులు పగిడికత్తుల రామదాసు, మండల కార్యదర్శి చిర్ర బిక్షం, సిపిఎం మండల నాయకులు పగిడికత్తుల నాగేశ్వరరావు, కేవిఎల్ మిత్రులు సన్నాయిల పరమేష్, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు పగిడికత్తుల ఈదయ్య, కార్మిక సంఘాల నాయకులు నాగేశ్వరరావు, హీరాలాల్, సత్యం, షకిలా సత్యం, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రేస్ వేడుకలు



*నేలకొండపల్లి, జూన్ 4 ప్రభాతవార్త:*
ఖమ్మం పార్లమెంట్ స్దానంకు పోటీ చేసిన కాంగ్రేస్ పార్టీ అభ్యర్ది రామసహాయం రఘురామ్‌రెడ్డి విజయం సాధించడం పట్ల నేలకొండపల్లి లోని కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం కాంగ్రేస్ నాయకులు కేక్ కట్‌చేసి వేడుకలు జరుపుకున్నారు. స్వీట్లు అందరికి పంచారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ బొడ్డు బొంద య్యా, జమా మసీదుకమిటిఅధ్యక్షుడుమహబూబ్అలీ, నాయకులు సుభాన్‌మియా, జహంగీర్, మీరా, షాకీర్, అప్జల్, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## అంబరాన్నంటిన కాంగ్రెస్ సంబరాలు

*నార్కట్‌పల్లి, జూన్ 4 ప్రభాతవార్త*
భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సభ్యులుగా లక్ష ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుపట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో ఆనందోత్సాహలు వెల్లువెత్తాయి. మండల కేంద్రంలో ఆపార్టీ మండల అధ్యక్షుడు బత్తుల ఉషయ్య ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు అంబరాన్నంటాయి. చామల గెలుపుకు కృషి చేసిన ప్రతి నాయకుడు , కార్యకర్తలు మరియు ముఖ్యంగా తమ ఓటుతో ఆయనను ఆశీర్వదించిన నియోజకవర్గ ఓటర్లకు వారు కృతజ్ఞతలు తెలిపారు. భారీగా బాణా సంచా కాల్చి మిఠాయిలు పంచుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నల్లగొండ పార్లమెంటు సభ్యునిగా రఘువీరారెడ్డి గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. రెండు పార్లమెంటు స్థానాలు కాంగ్రెస్‌కు వచ్చేందుకు ధీటైన నాయకత్వం వహించి నాయకులకు కార్యర్తలకు దిశానిర్దేశం చేస్తూ గెలుపును సుసాధ్యం చేసిన మునుగోడు, నల్లగొండ శాసన సభ్యులు కోమటిరెడ్డి సోదరుల కృషిని కొనియాడుతూ వారి నాయకత్వం మరియు దిశానిర్దేశంలో ప్రతి ఒక్కరూ ముందుంటామని, మన జిల్లా అభివృద్ధికి వారు అన్ని విధాలుగా తోడ్పడతారని బత్తుల ఉషయ్య పేర్కొన్నారు

# రఘురాంరెడ్డి ఆల్ టైం రికార్డు





## ఇంతటి మెజారిటీని అందించిన ప్రజలకు రుణపడి ఉంటాం

## కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

ఖమ్మం బ్యూరో, ప్రభాతవార్త:

ఖమ్మం లోక్‌సభ ఎంపీగా రామ సహాయం రఘురాంరెడ్డిని గతంలో ఎప్పుడూ కనీవిని ఎరుగని రీతిలో 4.67లక్షల ఆల్ టైం రికార్డు మెజారిటీని అందించిన ఉభయ జిల్లాల ప్రజలకు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్ వద్ద గల కిట్స్ కళాశాలలోని కౌంటింగ్ కేంద్రం వద్ద మీడియా సమావేశంలో రఘు రాంరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌తో కలిసి మాట్లాడారు. 18వ పార్లమెంట్ ఎన్నికల ఫలితాల్లో ఖమ్మం రాష్ట్రంలోనే రెండో స్థానంలో నిలిచిందని అన్నారు. ఖమ్మంలోని ఐదు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని రెండు అసెంబ్లీ నియోజక వర్గాల ఎమ్మెల్యేలు, మంత్రులు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఖమ్మం పార్లమెంట్ ఏర్పడిన దగ్గర నుంచి ఇంత మెజారిటీ ఎప్పుడూ రాలేదని అన్నారు. రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి ఎని మిది సీట్లు అందించారని, హైదరాబాద్ మొదటి నుంచి ఎంఐఎం సోదరులు గెలుస్తారని తెలి పారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల కంటే 1.67 శాతం అధికంగా ఓట్లు నమోదయ్యాయని అన్నారు.

**- బీఆర్ఎస్, బీజేపిది అంతర్గత ఒప్పందం**

రాష్ట్రంలో బీఆర్ఎస్ డమ్మీ అభ్యర్థులను పెట్టి ఓట్లు బీజేపికి వేసేలా చేసిందని మంత్రి పొంగులేటి విమర్శించారు. అంతర్గతంగా చేసుకున్న ఒప్పందంతోనే 8 సీట్లు గెలవగలిగారని తెలిపారు. కంటోన్మెంట్ ఉప ఎన్నికలో కూడా కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించినందుకు ఓటర్లకు ధన్యవాదాలు తెలిపారు.

**- ప్రజాస్వామ్యాన్ని బ్రతికించుకుందాం -**

ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి అంటే ఈ సారి ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. రాబోయే రెండు,మూడు రోజుల్లో దేశ రాజకీయాలు మలుపు తిరుగుతాయన్నారు. ఒంటరిగానే కేంద్రంలో ప్రభుత్వాన్నిఏర్పాటు చేస్తామన్న బీజేపి వారి అహంకారానికి ప్రజలు ఫుల్‌స్టాప్ పెట్టారని అన్నారు. దేశంలో ఎన్డీఏ కూటమిలో ఉన్న వారు మరోసారి పునరాలోచించాలని కోరారు.



## కాంగ్రెస్ అభ్యర్థి రఘురాంరెడ్డి గ్రాండ్ విక్టరీ

### సర్టిఫికెట్ అందించిన జిల్లా రిటర్నింగ్ అధికారి

ఖమ్మం, జూన్ 4, ప్రభాతవార్త:

లోక్‌సభ సాధారణ ఎన్నికల్లో ఖమ్మం లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ అభ్యర్థిగా గెలిచిన రామసహాయం రఘురాంరెడ్డి గ్రాండ్ విక్టరీ సాధించారు. ఈ ఎన్నికల్లో 4.62లక్షల భారీ మెజార్టీతో విజయం సాధించటంతో ఆయనకు కౌంటింగ్ కేంద్రం వద్ద జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలం పొన్నెకల్‌లోని శ్రీ చైతన్య ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రంలో అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎన్నికల సాధారణ పరిశీలకులు డా.సంజయ్ జి.కోల్తే, కౌంటింగ్ పరిశీలకులు ప్రేదిమాన్ కృషన్ భట్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్‌సురభి, శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, ఎస్సీసి ఎం.రాజేశ్వరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీలో మెరిసిన విద్యాకుసుమం

### -నీట్‌లో ఉత్తీర్ణత సాధించిన ఆదివాసీ విద్యార్థిని హర్షిత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండలం చిన్నఆర్లగూడెం గ్రామానికి చెందిన పెనుబల్లి హర్షిత అనే ఆదివాసీ విద్యార్థిని మంగళవారం విడుదల అయిన నీట్ పరీక్షల్లో ఆలిండియాలో 4,504 ర్యాంకును సాధించి 466 మార్కులు సాధించి ఉత్తీర్ణరాలు అయింది. ఏజెన్సీలోని మారుమూల గ్రామమైన చిన్నఆర్లగూడెంలో పెనుబల్లి శంకర్, కమలా దంపతులకు జన్మించిన హర్షిత చిన్ననాటి నుంచి విద్యపై మక్కువతో ఉండి పట్టుదలతో చదవింది. 10వ తరగతి ఖమ్మం గురుకులంలో పూర్తి చేసుకుని ఇంటర్‌ను వరంగల్‌లోని సీవోఈ గురుకులంలో చదవింది. నీట్ పరీక్షలకు సన్నద్ధమై ఎలాగైనా డాక్టర్ కావాలనే పట్టుదలతో శ్రమించింది. ఆమె శ్రమకు ఫలితం దక్కింది. ఆ కుటుంబంలోనే హర్షిత అయిన వంశీకృష్ణ గత సంవత్సరం అస్సాం రాష్ట్రంలోని గౌహతీలో ఐఐటీ సాధించాడు. నీట్ పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల పలువురు హర్షితను అభినందించారు. ఏజెన్సీ లో ఒక విద్యాకుసుమం మెరిసిందని పలువురు ఆనందం వ్యక్త పరిచారు.

## నా నియోజకవర్గం కన్నతల్లితో సమానం

### గెలిచినా ఓడినా నేను ప్రజల మధ్య ఉంటాను

### రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజం

### పార్టీ శ్రేణులందరికి కృతజ్ఞతలు తెలిపిన నామ

ఖమ్మం, ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి:




ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో ఓటమి పాలైన బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు ఓట్ల లెక్కింపు తర్వాత తన నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజకీయాల్లో గెలుపు ఓటములు రెండు ఉంటాయని వాటిని సమానంగా తీసుకుని ముందుకు సాగుతామని పేర్కొన్నారు. తనకు తన కన్నతల్లి అంటే ఎంతో ప్రేమ ఉంటుందో తన నియోజకవర్గ ప్రజలపై కూడా అంత ప్రేమ ఉంటుందని ఎన్నికల్లో ఓడినంత మాత్రాన కన్నతల్లి లాంటి ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గం నిర్లక్ష్యం చేయనని ఓడిన గెలిచిన తాను ప్రజల మధ్య ఉంటానని ప్రజా సమస్యల పరిష్కారం కోసమే పనిచేస్తానని నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ప్రతికూల రాజకీయ పరిస్థితుల్లో కూడా మూడు లక్షల ఓట్లు వేసి తనను ఆదరించిన ప్రజలందరికి తన గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన జిల్లా అధ్యక్షులు తాత మధుసూదన్‌తో సహా నాయకులు పార్టీ కార్యకర్తలు అందరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మాజీ మంత్రితో సహా మాజీ శాసన సభ్యులు అందరూ తనను గెలిపించేందుకు కృషి చేశారని నామ పేర్కొన్నారు.

# 8న జాతీయ లోక్ అదాలత్

ఖమ్మం లీగల్, జూన్ 4, ప్రభాతవార్త:



సుప్రీంకోర్టు ఆదేశానుసారం ఈనెల 8న జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.రాజగోపాల్ మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా కక్షిదారుల కేసులను రాజీ చేసుకునేందుకు ఎటువంటి రుసుము ఉండదని కోర్టు ఫీజు సైతం తిరిగి చెల్లిస్తారని అప్పీల్ అవకాశం లేని శాశ్వత అంతిమ పరిష్కారం లభిస్తుందని దీనివలన సమయం డబ్బు ఆదా అవుతుందని పేర్కొన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇరుపార్టీలు రాజీ పడిన యెడల గ్రామీణ ప్రాంతంలో ఎలాంటి గొడవలు జరగకుండా మంచి వాతావరణంలో జీవించే అవకాశం ఉందని, లోక్ అదాలత్‌లో రాజీపడడం ద్వారా ఇరుపక్షాలు విజయం సాధించినట్లేనని అన్నారు. లోక్ అదాలత్ నిర్వహించడానికి ఖమ్మంలో 7, సత్తుపల్లి 3, మధిర 1 లోక్ అదాలత్‌లో రాజీపడదగిన అన్ని క్రిమినల్ కేసులను, మోటర్ వాహన ప్రమాద కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, గృహహింస తదితర కుటుంబ కలహాల కేసులు అన్ని రకాల సివిల్ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. సైబర్ క్రైమ్ కేసులకు సంబంధించి రూపాయలు 25వేలలోపు కేసులు మాత్రమే లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చని ఇలాంటివి 52 కేసులు గుర్తించినట్లు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు కరోనా సమయంలో పెట్టిన కేసులు, ట్రాఫిక్ చలానా కేసులు, బ్యాంకుకు సంబంధించిన కేసులు, శ్రీరామ్ ఫైనాన్స్, మైక్రో ఫైనాన్స్ సంస్థల కేసులను కూడా దీని ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. బ్యాంకు రుణ గ్రహీతల కేసులను ప్రీ లిటిగేషన్ ద్వారా పరిష్కరించుకోవడం వల్ల కోర్టు మెట్లు ఎక్కవలసిన అవసరం ఉండని అంతేగాక కొంత మేరకు వడ్డీ రాయితి లభిస్తుందన్నారు. సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయస్థానంలో ఉన్న పెండింగ్ కేసులను కూడా సుప్రీంకోర్టు ఆదేశానుసారంగా ఈ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవచ్చు అన్నారు. ఇందు నిమిత్తం కక్షిదారులకు ఇప్పటికే నోటీసులు సైతం జారీ చేసినట్లుగా తెలిపారు. ఈ నెల 8న జరిగే లోక్ అదాలత్ కక్షిదారులందరూ అధిక సంఖ్యలో పాల్గొని రాజీపడడం ద్వారా శాశ్వత అంతిమ పరిష్కారం పొందడమే కాకుండా కక్షిదారులు విలువైన సమయం డబ్బు సైతం ఆదావుతుందని పేర్కొన్నారు.